



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 100 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం 02 జనవరి 2026 | పేజీలు : 12 | వెల : 2/-




# సంస్కరణ పథం.. అభివృద్ధి రథం...

- గ్రామీణాంధ్రప్రదేశ్ ప్రగతిని పరుగులు పెట్టిస్తూ.. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ.. ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ.. వారికిచ్చిన మాట నిలబెట్టుకుంటూ పరిపాలన
- పల్లె పండగ 2.0తో గ్రామాల్లో రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలు
- ఐదు జిల్లాల పరిధిలో అమరజీవి జలధారలు
- మారుమూల గిరిజన గ్రామాల కోసం అడవి తల్లి బాట
- వన్యప్రాణి సంరక్షణకు హనుమాన్
- కుంకీలు, ఏఐ సాంకేతికతతో ఏనుగుల బెడదకు విముక్తి
- ఉద్యోగులకి పదోన్నతులు... ప్రజలకు ప్రగతి ఫలాలు...
- 2025లో తన శాఖలపై ఉప ముఖ్యమంత్రి ప్రవన్ కళ్యాణ్ ముద్ర

**విశ్వం వాయిస్ న్యూస్ :** గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వ సహకారం...గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో అటు పంచాయతీరాజ్ శాఖ ద్వారా, ఇటు అటవీ పర్యావరణ శాఖల్లో చకచకా సాగుతున్న కార్యక్రమాలు.. పరిపాలనలో సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుడుతూ.. ప్రతి అడుగులో ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ.. గ్రామీణాంధ్రప్రదేశ్ ప్రగతిని పరుగులు పెట్టిస్తూ.. కూటమి ప్రభుత్వ లక్ష్యాలను అనుగుణంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిపారుదల, అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ వడివడిగా ముందుకు వెళుతున్నారు. 2025లో తన పరిధిలోని ప్రతి శాఖపై, వాటిలోని విభాగాలపై మిగతా .. 2లో..

# 2026 అందరికీ అద్భుతమైన సంవత్సరం కావాలి..

## రాష్ట్రపతి, ప్రధాని ఆకాంక్ష



**విశ్వం వాయిస్ న్యూస్ :** పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ.. కొత్త ఆశలతో ప్రపంచం కొత్త సంవత్సరంలో కి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని మోదీ దేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 'నూతన సంవత్సరం సందర్భంగా దేశంలో, విదేశాల్లో ఉన్న భారతీయులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ నూతన సంవత్సరం కొత్త శక్తి, సానుకూల మార్పులకు ప్రతీక. ఆత్మపరిశీలనకు, కొత్త సంకల్పాలు తీసుకొనేందుకు మంచి అవకాశం. ఈ సందర్భంగా దేశాభివృద్ధి, సామాజిక సామరస్యం, పర్యావరణ

## ఏపీలోని రేషన్ షాపుల్లో

# గోధుమ పిండి పంపిణీ ప్రారంభం

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రయోగాత్మకంగా ఇవాళ్టి నుంచి రేషన్ కార్డుదారులకు గోధుమ పిండి పంపిణీ చేస్తున్నారు. అర్బన్ ప్రాంతాల్లోని కార్డుదారులకు కిలో రూ.20కు గోధుమ పిండిని అందిస్తున్నామని ఏపీ పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ మిగతా .. 2లో..



# రాష్ట్ర ప్రజలకు కొత్త సంవత్సర కానుక

- 22ఎ జాబితా నుండి ఐదు రకాల భూముల తొలగింపు
- మరో నాలుగు రకాల భూములపై త్వరలో నిర్ణయం
- రెండు నెలల్లో ఫ్రీ హెూల్డ్ భూములపైనా నిర్ణయం
- ఫేక్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు రద్దు చేస్తాం
- ఈ ఏడాది భూ నామ సంవత్సరం
- మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రజలకు రెవెన్యూ శాఖ కొత్త సంవత్సర కానుక నిచ్చింది. 22ఎ జాబితాలో ఉన్న 5 రకాల భూములను నిషేధిత జాబితా నుండి తొలగించింది. ఈమేరకు రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ కొత్త సంవత్సరంలో తొలి ఫైలుపై సంతకం చేశారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రైతులకు, భూయజమానులకు ఉపశమనం కల్గించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశంతో గురువారం ఐదు రకాల భూములను 22ఎ జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. మరో నాలుగు రకాల భూములపై మిగతా .. 2లో..

## తిరుమలలో కొనసాగుతోన్న

# వైకుంఠ ద్వార దర్శనాలు



**తిరుమల, విశ్వం వాయిస్ న్యూస్ :** తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 30న ప్రారంభమైన వైకుంఠద్వార దర్శనాలు ప్రశాంతంగా సాగుతున్నాయి. మొదటి 3 రోజులు ఈ-డిప్ దర్శన టోకెన్లు కలిగిన భక్తులను అనుమతించారు. వారిని శిలాతోరణం, కృష్ణతేజ, ఏటీజీహెచ్ ప్రవేశ మార్గాల నుంచి టోకెన్లను స్కాన్ చేసి దర్శన క్యూలైన్లలోకి అనుమతించారు. గురువారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం 5 గంటల వరకు 40,008 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు తితిదే తెలిపింది. ఇప్పటివరకు 1,77,337 మంది వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నట్లు పేర్కొంది. ఈ-డిప్ టోకెన్లు పొందిన భక్తుల దర్శనాలు పూర్తయిన తర్వాత టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులను శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతించేందుకు వీలుగా అక్టోపస్ భవనం పాయింట్ నుంచి సర్వదర్శనం క్యూలైన్‌లోకి అనుమతిస్తున్నారు.

# పుతిన్‌కు షాకిచ్చిన అమెరికా..

## ఉక్రెయిన్ డ్రోన్ దాడి చేయలేదంటూ కథనం



**విశ్వం వాయిస్ న్యూస్ :** రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు అమెరికా షాకిచ్చింది. పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడికి యత్నించినట్లు రష్యా ఆరోపించిన సంగతి తెలిసిందే, ఉక్రెయిన్ దాడికి యత్నించినట్లు ఎలాంటి ఆధారాలు లేవని యూఎస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ వెల్లడించింది. ఈ మేరకు వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనాన్ని ప్రచురించింది. పుతిన్ వ్యక్తిగత నివాసం ఉన్న ప్రాంతంలోని సైనిక లక్ష్యాలపై దాడి చేయాలని ఉక్రెయిన్ యోచిస్తోందని, అవి ఆయన ఇంటికి అత్యంత సమీపంలో ఏమీ లేవని అమెరికా అధికారి వెల్లడించినట్లు ఆ కథనం పేర్కొంది. నోవ్‌గొరొడ్ ప్రాంతంలో పుతిన్ వ్యక్తిగత నివాసంపై ఆదివారం రాత్రి, సోమవారం తెల్లవారుజామున మిగతా .. 2లో..

## ఏపీలో తొలిసారి పారా మెడికల్ విద్యార్థులకు

# సప్లిమెంటరీ పరీక్షలు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** పారా మెడికల్ కోర్సు విద్యార్థులకు ఏపీ వైద్య ఆరోగ్యశాఖ తొలిసారిగా సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించబోతోంది. రెండేళ్ల వ్యవధి కలిగిన డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ మిగతా .. 2లో..

# పాక్ జైళ్లలో ఎంతమంది భారతీయులున్నారంటే..?



**విశ్వం వాయిస్ న్యూస్ :** భారత్, పాకిస్థాన్‌లు తమ దేశాల్లోని అణుస్థావరాల జాబితాను పరస్పరం పంచుకున్నాయి. ఒకరి అణు కేంద్రాలపై మరొకరు దాడి చేయకూడదనే ఒప్పందంలో భాగంగా ఈమేరకు వివరాల మార్పిడి చేసుకున్నాయి. గత ఏడాది సైనిక ఘర్షణలతో ఇరుదేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా ప్రభావితమైనప్పటికీ.. ఈ ప్రక్రియ కొనసాగింది. అదేవిధంగా తమ కస్టడీలో ఉన్న పౌర ఖైదీలు, మత్స్యకారుల వివరాలూ పంచుకున్నాయి. ఈ విషయాన్ని భారత విదేశాంగశాఖ వెల్లడించింది. "భారత్, పాకిస్థాన్‌లు తమ అణు స్థావరాల జాబితాలను పంచుకున్నాయి. దౌత్యమార్గాల ద్వారా ఇరుదేశాలు ఏకకాలంలో ఈ ప్రక్రియ పూర్తి చేశాయి. ఈ జాబితాను ఇలా ఇచ్చిపుచ్చుకోవడం ఇది వరుసగా 35వ సారి" అని విదేశాంగశాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. అణు స్థావరాల విషయంలో 1988 డిసెంబర్ 31న భారత్, పాక్‌లు సంబంధిత ఒప్పందంపై సంతకం చేశాయి. 1991 జనవరి 27న ఇది మిగతా .. 2లో..

# జర్మనీలో తెలుగు విద్యార్థి మృతి



**చిల్పూర్, విశ్వం వాయిస్ న్యూస్ :** జర్మనీలో తెలుగు విద్యార్థి మృతిచెందాడు. తెలంగాణలోని జనగామ జిల్లా చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన తోకల హృతిక్‌రెడ్డి.. ఉన్నత చదువుల కోసం జర్మనీ వెళ్లాడు. అక్కడ అతడు ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం జరిగింది. దీంతో భవనం నుంచి కిందికి దూకేయడంతో హృతిక్‌రెడ్డి తలకు తీవ్ర గాయమైంది. ఈ క్రమంలో పరిస్థితి విషమించి మృతిచెందినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## జల వివాదం ద్వారా

# లబ్ధి పొందాలని కేసీఆర్ ప్రయత్నం : సీఎం రేవంత్



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదం సృష్టించి.. తద్వారా లబ్ధి పొందాలని భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. నీటి వాటాలపై చర్చ దృష్ట్యా ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. "ప్రధానంగా నీళ్ల హక్కుల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగింది. కృష్ణా, గోదావరి జలాలను సక్రమంగా వాడుకుంటే ఎంతో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచి ఉండేది. నీళ్ల కోసం ఉమ్మడి రాష్ట్రంలో పీజేఆర్ స్వంత ప్రభుత్వాన్ని నిలదీశారు. గతంలో నీళ్ల విషయంలో ఎన్నో పొరపాట్లు జరిగాయి. ఆ పొరపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నాం. ఉమ్మడి ఏపీకి కృష్ణా జలాల్లో 811 టీఎంసీలు కేటాయించారు. రాష్ట్రం విడిపోయినప్పుడు మిగతా .. 2లో..

## ప్రధాని పేరిట మెయిల్స్..

# రంగంలోకి సీబీఐ




**విశ్వం వాయిస్ న్యూస్ :** తనకు ప్రధాని మోదీ ఆశీస్సులు ఉన్నాయని, స్వదేశీ యుద్ధవిమానం ఇంజిన్‌ను రూపొందించాలనుకుంటున్నట్లు రక్షణారంగ సంస్థలు, అధికారులకు ఇమెయిల్స్ పంపిన ఓ వ్యక్తిపై సీబీఐ కేసు నమోదు చేసింది. సీబీఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. దిల్లీలోని వసంత్‌కుంజ్‌కు చెందిన నిశీత్ కోహ్లీ తనను తాను టెక్స్‌టైల్ కెమిస్ట్రీ ఇంజినీర్‌గా పరిచయం చేసుకునేవాడు. స్వదేశీ యుద్ధ విమానం ఇంజిన్ రూపకల్పనకు సాయపడతానంటూ.. 2024 అక్టోబరు- డిసెంబరు మధ్యకాలంలో మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

# సంస్కరణల పథం... అభివృద్ధి రథం..

నిరంతర పర్యవేక్షణ చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను చేపటారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే 13,326 పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి ప్రపంచ రికార్డు సృష్టించిన పవన్ కళ్యాణ్, ఫిబ్రవరి 2025 నాటికి ఆ గ్రామ సభల లక్ష్యాలు పల్లెపండగ 1.0 ద్వారా పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో 4,300 కిలోమీటర్ల రోడ్లు, 22,500 మినీ గోకులాల, 15 వేలకు పైగా నీటి తొట్టెలు, లక్షకు పైగా ఫారం పాండ్స్ నిర్మించారు.

### పట్టాలెక్కిన అడవి తల్లి బాట

పోరాట యాత్రలో గిరిజన గ్రామాల్లో పర్యటించి వారి కష్టాలు తెలుసుకున్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిపుత్రుల జీవితాల్లో వెలుగులు నింపే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. డోలీ మోతల రహిత గిరిజన గ్రామాలు లక్ష్యంగా అడవి తల్లిబాట కార్యక్రమాన్ని ఏప్రిల్ 2025లో పట్టాలెక్కించారు. పీఎం జన్మన్, ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో 625 గిరిజన గ్రామాలను అనుసంధానిస్తూ రూ.1,005 కోట్లతో 1,069 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అరకు నియోజకవర్గం, పెదపాడు గ్రామం ఈ బృహత్తర కార్యక్రమానికి వేదికగా నిలిచింది. అడవి తల్లి బాటతో గిరి శిఖర గ్రామాలకు రోడ్లు వచ్చాయి..

### రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలతో పల్లెపండగ 2.0

పల్లెపండగ 1.0 విజయం తాలూకు సూర్తితో అక్టోబర్ 26వ తేదీన పల్లెపండగ 2.0కి శ్రీకారం చుట్టారు. పల్లెపండగ 2.0కి రెట్టింపు నిధులతో రెట్టింపు అభివృద్ధి లక్ష్యంగా రాజోలు నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీని ద్వారా రూ. 6,700 కోట్ల నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 53,382 అభివృద్ధి పనులను చేపట్టానున్నారు. అందులో 8,000 కి.మీ. రోడ్లు, మరో 25 వేల మినీ గోకులాలు, 58 కి.మీ. మేర మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించనున్నారు. పల్లెపండగ 2.0 కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి సాస్కీ(రాష్ట్ర మూలధన పెట్టుబడులపై ప్రత్యేక సాయం) పథకం నుంచి రూ. 2 వేల కోట్లు నిధులు సమకూరాయి. మిగిలిన మొత్తం నాబార్డుతో పాటు మరికొన్ని సంస్థల నుంచి సమీకరించనున్నారు.

### అమరజీవి జలధారలకు జీవం

గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన జల జీవన్ మిషన్ ను కేంద్ర ప్రభుత్వ సాయంతో జీవంపోశారు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు, గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. ఆ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా ఐదు జిల్లాల్లో మెగా వాటర్ గ్రిడ్ పథకాలను ముందుకు తీసుకువెళ్తున్నారు. చిత్తూరు, ప్రకాశం, పల్నాడు, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో గ్రామీణ ప్రజల దాహార్తి తీర్చేందుకు రూ. 7,910 కోట్లతో పనులు చేపట్టారు. అందులో జులై నెలలో మార్కాపురం వేదికగా ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలోని 18 మండలాల పరిధిలో 578 గ్రామాలకు తాగునీరు అందించే రూ. 1,290 కోట్ల ప్రాజెక్టుకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు శంకుస్థాపన చేశారు. డిసెంబర్ నెలలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో తాగునీరు అందించేందుకు ఉద్దేశించిన వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల పనులను పెరవలిలో ప్రారంభించారు. మొత్తం ఐదు జిల్లాల్లో ప్రారంభించిన ప్రాజెక్టులను 2027 నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. తద్వారా వచ్చే 30 ఏళ్లలో కోటీ 21 లక్షల మంది దాహార్తి తీర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికిపొట్టి శ్రీరాములు గారి పేరిట అమరజీవి జలధారగా నామకరణం చేశారు.

### స్వచ్ఛ రథాలు.. మ్యాజిక్ డ్రెయిన్లు..

గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శ్రీ పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో స్వచ్ఛ రథం కాన్సెప్ట్ తీసుకువచ్చారు. వ్యర్థాలు ఇవ్వండి.. నిత్యావసర సరుకులు తీసుకోండి అంటూ జూన్ నెలలో ప్రారంభించిన స్వచ్ఛ రథాలు విజయవంతంగా నడుస్తున్నాయి. పనికి రాని ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, గాజు సీసాలు, పేపర్లు, పుస్తకాలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, ఇనుము, అల్యూమినియం వ్యర్థాలు ఇచ్చి వాటికి సమానంగా నగదు లెక్కించి 20 రకాల నిత్యావసరాలు అందజేస్తారు. ప్రస్తుతం 7 జిల్లాల్లో 28 స్వచ్ఛరథాలు ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. వీటి ద్వారా ఇప్పటి వరకు 2 లక్షల కేజీలకు పైగా పొడి వ్యర్థాలు సేకరించి, రూ. 34,83,302 ఆదాయం ఆర్జించారు. భవిష్యత్తులో వీటి సంఖ్యను మరింత పెంచే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మరో వైపు గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ఖర్చు మురుగు నీటిపారుదల సమస్యకు పరిష్కారం చూపేలా మ్యాజిక్ డ్రైన్ విధానం తీసుకువచ్చారు. ఎన్టీఆర్ జిల్లా సోమవరం గ్రామంలో చేపట్టిన పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతం కావడం రాష్ట్రమంతా చేస్తున్నారు. 126 గ్రామ పంచాయతీల్లో ఈ పనులు చేపట్టారు. 60.52 కి.మీ. మేర మ్యాజిక్ డ్రైన్లు నిర్మాణం చేస్తున్నారు.

### ఏనుగుల బెడద నివారణకు ఏఐ సాంకేతికత

చిత్తూరు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో అడవి ఏనుగుల బెడదను అరికట్టేందుకు కరా?టక నుంచి రాష్ట్రానికి కుంకీ ఏనుగులను తీసుకువచ్చిన పవన్ కళ్యాణ్ .., మానవ - వన్యప్రాణి సంరక్షణను అరికట్టే క్రమంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఓ వైపు కుంకీలకు క్యాంపులో మన రాష్ట్ర పరిస్థితులకి తగిన విధంగా శిక్షణ ఇప్పిస్తూ.. మరోవైపు ఏఐ సాంకేతికతతో కూడిన అధునాతన వ్యవస్థను అటవీశాఖకు పరిచయం చేశారు. అటు కుంకీలు కూడా ఈ ఏడాదిలో చేపట్టిన ఆపరేషన్లు విజయవంతం అయ్యాయి.

### అటవీ భూముల ఆక్రమణలపై ఉక్కుపాదం

అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి అడవుల సంరక్షణ, విస్తీర?ం పెంపుపై దృష్టి సారించారు. వనమహోత్సవం కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించి ముందుకు తీసుకువెళ్తున్నారు. ఇప్పటికే నగరవనాలు ఏర్పాటు చేస్తూ గ్రీన్ కవర్ పెంపొందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తీర ప్రాంత సంరక్షణకు గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లాంటి కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 33 శాతంగా ఉన్న గ్రీన్ కవర్ ని 2047 నాటికి 50 శాతంకి పెంచాలన్న లక్ష్యంతో ప్రణాళికలు ముందుకు తీసుకువెళ్తున్నారు. దీంతోపాటు అటవీ భూముల ఆక్రమణలకు పాల్పడే వారిపైనా, అటవీ సంపద దోపిడికి పాల్పడే వారిపైనా ఉక్కుపాదం మోపే విధంగా యంత్రాంగానికి ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నారు. ఎర్రచందనం అక్రమణకు అడ్డుకట్ట వేయడంతో పాటు మన రాష్ట్రం నుంచి అక్రమంగా తరలిపోయిన ఎర్రచందనాన్ని తిరిగి తెచ్చే కార్యక్రమాన్ని వేగవంతం చేశారు.

### వన్యప్రాణి సంరక్షణలో కీలక అడుగు హనుమాన్

ఈ ఏడాది ద్వితియార్ధంలో పలమనేరులోని కుంకీ ఏనుగుల క్యాంపుని సందర్శించిన సందరరేలో మానవ, వన్యప్రాణి సంఘర్షణను నిలువరించడంతో పాటు గాయపడిన అటవీ జంతువుల సంరక్షణ, చికిత్స అందించడం, వాటి ప్రాణాలకు రక్షణ కల్పించడం లక్ష్యంగా H.A.N.U.M.A.N. Foundationకు రూపకల్పన చేశారు. ఈ ప్రాజెక్టును మార్చ్ 3వ తేదీ ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం రోజున పట్టాలు ఎక్కించనున్నారు. సాంకేతికతను వినియోగించుకుంటూ రెస్క్యూ టీమ్స్, అటవీ ప్రాంత సమీప గ్రామాల్లో నివశించే జన సమూహాల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లనున్నారు. స్పందన, పరిహారం, పునరావాసం అనే అంశాల ఆధారంగా హనుమాన్ ముందుకు వెళ్తుంది. అటవీ అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ సంక్షేమ నిధికి రూ. 5 కోట్లు ప్రభుత్వం జమ చేసింది. అటవీ సిబ్బందిపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందన్న భరోసా ఇచ్చారు. జూన్ నులలో రాజమహేంద్రవరంలోని దివాన్ చెరువు వద్ద ఫారెస్ట్ అకాడమీ నూతన కార్యాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. బొమ్మూరులో సైన్స్ మ్యూజియాన్ని ప్రారంభించి విద్యార్థులు, యువతకు నూతన ఆవిష్కరణలకు అవకాశం కల్పించారు.

### ఉద్యోగుల్లో ఉత్తేజం నింపిన సంస్కరణలు

పంచాయతీల్లో పాలనను పరుగులు పెట్టించేందుకు వీలుగా ఉద్యోగుల్లో ఉత్సాహం నింపుతూ నూతన సంస్కరణలను పవన్ కళ్యాణ్ తీసుకువచ్చారు. గతంలో రెండు మూడు పంచాయతీలకు కలిపి ఒక పాలనా వ్యవస్థ ఉన్న క్లస్టర్ విధానం రద్దు వంటి అంశాలు ఉన్నాయి. క్లస్టర్ వ్యవస్థ రద్దు ద్వారా పంచాయతీలకు స్వయం ప్రతిపత్తి కల్పించారు. అదే సమయంలో ఉద్యోగులకు గతంలో ఎన్నడూ లేని విధంగా పదోన్నతులు కల్పించారు. రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారి 10 వేల మందికి పైగా పదోన్నతులు దక్కాయి. రాష్ట్రవ్యాప్తంగా 77 డీడీఓ కార్యాలయాలు ప్రారంభించి డివిజన్ లెవల్ డెవలప్మెంట్ ఆఫీసర్ల ప్రశాంతంగా పని చేసుకునే వెసులుబాటు కల్పించారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారి రికార్డు స్థాయిలో ఉద్యోగులకు శిక్షణ ఇప్పించి దేశంలో నంబర్ వన్ స్థానంలో రాష్ట్రాన్ని నిలిపారు. అంతేకాదు ఉద్యోగులతో మాటా మంతి కార్యక్రమం నిర్వహించి క్షేత్ర స్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యాటక, దేవాదాయ శాఖల సమన్వయంతో ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధికి చర్యలు చేపడుతున్నారు.

### ఇచ్చిన ప్రతి హామీకి ప్రాణం పోశారు..

ప్రజలతో మమేకం కావడం.. ప్రజలు చెప్పే సమస్యలను మనసు పెట్టివినడం.. వాటి పరిష్కారానికి కృషి చేయడం. అవసరం అయితే సొంత నిధులు వెచ్చించి అయినా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నారు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. మే నెలలో గ్రామీణ ప్రజలతో మాటా మంతి అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రజల సమస్యలు వర్చువల్ విధానంలో నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా రూపొందించారు. మే నెల 22వ తేదీ శ్రీకాకుళం జిల్లా రావివలస గ్రామ ప్రజలతో జరిగిన మాటా మంతి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతుల పరిష్కారానికి రూ. 15 కోట్ల నిధులు తక్షణం మంజూరు చేశారు. 2024 ఎన్నికల్లో విజయం అనంతరం తెలంగాణలోని కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారికి మొక్కులు తీర్చుకునేందు వెళ్లిన సందరరేగా ఆ ఆలయ అభివృద్ధికి హామీ ఇచ్చారు. ఆ హామీని నిలబెట్టుకుంటూ టీటీడీ సహకారంతో రూ. 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణానికి జనవరి 3న శంకుస్థాపన చేయనున్నారు. సామాజిక మాధ్యమాల్లో ఏలేశ్వరం, అడ్డతీగత రహదారి దుస్థితిని చూసి తక్షణం మరమ్మతులకు నిధులు మంజూరు చేయించారు. మరోమాట నిలబెట్టుకుంటూ ఐ.ఎస్. జగన్నాథపురం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో రూ. 10 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అందులో ఆలయానికి వెళ్లే రోడ్డును రూ. 3.7 కోట్లతో నిర్మిస్తున్నారు. ఆలయ అభివృద్ధికి 30 ఎకరాల ప్రభుత్వ భూమిని అందజేశారు. మొన్నటి ఐ.ఎస్. జగన్నాథపురం పర్యటనలో పోలవరం నియోజకవర్గానికి చెందిన ఓ మహిళ రోడ్డు కావాలని అడగగా కార్యాలయానికి వచ్చిన వెంటనే సమీక్షించి రూ. 7.6 కోట్లు మంజూరు చేశారు. పొంగుటూరు, లక్కవరం మధ్య రూ. 1.5 కోట్లతో రోడ్డుకు మరమ్మతులు చేయించారు. అంధ మహిళా క్రికెటర్ దీపికా తన గ్రామానికి రోడ్డు అడుగగా 12 గం.లోపే చేయించారు. కానిస్టేబుళ్లకు ఉద్యోగ నియామకపత్రాలు ఇచ్చే వేదికపై ఓ గిరిజన కానిస్టేబుల్ తమ గ్రామానికి రోడ్డు కావాలని అడుగగా ఆ కార్యక్రమం పూర్తయ్యేలోపే రూ. 2 కోట్లు మంజూరు చేసి చూపి ఔరా అనిపించుకున్నారు. గన్నవరం నియోజకవర్గం పరిధిలోని చనుపల్లి ఎస్సీ శ్మశాన వాటికకి ప్రహరీ కావాలని ఓ మహిళ కోరగా ముస్తాబాద్ జెడ్పీ హైస్కూల్ ప్రహరీతో కలిపి 48 గంటల్లో నిధులు మంజూరు చేయించారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ సందరరేగా కడపలో జరిగిన కార్యక్రమానికి హాజరై అక్కడ శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి సొంత నిధులతో స్మార్ట్ కిచెన్ ఏర్పాటు చేయించారు. చిలకలూరిపేట శారదా జెడ్పీ హైస్కూల్ లో 2.0 కార్యక్రమానికి హాజరై రూ. 25 లక్షలు వెచ్చించి కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీకి పుస్తకాలను సమకూర్చారు. అక్టోబర్ చివరి వారంలో రాజోలు నియోజకవర్గ పర్యటనలో 45 రోజుల్లో శంకరగుప్తం డ్రెయిన్ సమస్యకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చి.. 35 రోజుల్లోపే ఆధునీకరణ పనులకు రూ. 20.77 కోట్ల నిధులు మంజూరు చేయించి శంకుస్థాపన కూడా చేసేశారు. క్షేత్ర స్థాయి పర్యటనల్లో తన చెంతకి వచ్చిన ప్రతి అర్జీకి రోజుల వ్యవధిలో పరిష్కారం ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు.

## ఏపీలోని రేషన్ షాపుల్లో
# గోధుమ పిండి పంపిణీ ప్రారంభం

ఎండీ ఢిల్లీరావు తెలిపారు. ఇప్పటి వరకు దాదాపు 1800 టన్నుల గోధుమలను కేంద్రం ప్రభుత్వం నుంచి మన రాష్ట్రం తీసుకోలేదన్నారు. దీనిపై కేంద్రంతో మాట్లాడి గోధుమలు తీసుకుని, వాటిని మిల్లుల ద్వారా కాకుండా పాత పద్ధతిలో (తిరగలి ద్వారా) పిండి పట్టించి కార్డుదారులకు ఇస్తున్నామని చెప్పారు. దీని వల్ల గోధుమ పిండిలో పోషకాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. జిల్లా కేంద్రాల్లో గోధుమ పిండి పంపిణీ విజయవంతమైతే తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు.

# 2026 అందరికీ అద్భుతమైన సంవత్సరం కావాలి..

పరిరక్షణపై మన నిబద్ధతను చాటుకుందాం. ఈ 2026 మనందరి జీవితాల్లో శాంతి, సంతోషం తీసుకురావాలని.. మరింత బలైమన, సుసంపన్నమైన భారత నిర్మాణానికి కొత్త శక్తిని నింపాలని ఆకాంక్షిస్తున్నా'- **రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

'2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ ఏడాది అందరికీ శాంతి, ఆరోగ్యం, ఆనందం శ్రేయస్సు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నా. బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే మన సమష్టి సంకల్పాన్ని బలోపేతం చేయాలని కోరుకుంటున్నా' - **ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్**

'ఈ ఏడాది అందరికీ అదుతేమైన సంవత్సరం కావాలని కోరుకుంటున్నాను. 2026లో మీ అన్ని ప్రయత్నాలు విజయవంతం కావాలని.. మంచి ఆరోగ్యం, శ్రేయస్సు ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నా. సమాజం శాంతి, ఆనందంతో ఉండాలని కోరుకుంటున్నా' -**ప్రధాని మోదీ**

# రాష్ట్ర ప్రజలకు కొత్త సంవత్సర కానుక

గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశంలో చర్చించి వెనువెంటనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. మాజీ, ప్రస్తుత సైనికోద్యోగులకు మరియు స్వాతంత్ర్య సమర యోధులకు, రాజకీయ బాధితులకు కేటాయించిన భూములు, 18.06.1954 కు ముందు అసైన్ చేసిన భూములు, ప్రయివేట్ పట్టా భూములను 22ఎ జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. అదే విధంగా కొంత భూమి కోసం ఆ సర్వే నెంబర్ లో ఉన్న మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచితే ఆ కొంత భూమిని సబ్ డివిజన్ చేసి దాన్ని మాత్రమే నిషేధిత జాబితాలో ఉంచి మిగిలిన భూమి నంతా కూడా నిషేధిత జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. అయితే షరతులగల పట్టా భూములు, సర్వీసు ఇనామ్ భూములు, గతంలో నిషేధిత జాబితా నుండి తొలగించినప్పటికీ రీ సర్వే సమయంలో మరలా 22ఎలో చేర్చిన చుక్కల భూములు, గతంలో 22ఎ జాబితా నుండి తొలగించని చుక్కల భూములపై వెనువెంటనే గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశాన్ని నిర్వహించి నిర?యం తీసుకుంటామని చెప్పారు. అయితే ఐదు రకాల భూములకు సంబంధించి దాదాపు ఎనిమిది రకాల పత్రాల్లో ఏ ఒక్క పత్రమున్నా 22 ఎ జాబితా నుండి తొలగించాలని అన్నారు. భూ కేటాయింపుల కోసం జిల్లా సైనిక సంక్షేమ అధికారి చేసిన సిఫార్సుల రిజిస్టర్ లేదా 10(1) రిజిస్టర్, అడంగల్స్, ఎస్ఎఫ్ఎ లాంటి పాత రెవెన్యూ రికార్డులు లేదా ఎసైన్మెంట్ రిజిస్టర్లు లేదా డీఆర్ దస్త్రాలు లేదా రికార్డ్ ఆఫ్ హోల్డింగ్స్ లేదా రిజిస్ట్రేషన్ పత్రాలు లేదా 8ఎ రిజిస్టర్లు లేదా డికెటీ పట్టాల్లో ఏదైనా ఒకటి ఉన్నా 22 ఎ జాబితా నుండి తొలగించాలన్నారు. అధికంగా పత్రాలు కావాలంటూ భూయజమానులను తిప్పుకొవద్దని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఫ్రీ హోల్డ్ భూములపైనా ఇప్పటికే జీవోఎం చాలా సార్లు చర్చించిందని, రెండు నెలల్లో నిర?యం తీసుకుంటామని చెప్పారు.

### ఈ ఏడాది భూ నామ సంవత్సరం

గత ప్రభుత్వం, వైసీపీ నేతలు పెద్ద ఎత్తున భూ అక్రమాలకు పాల్పడ్డారని, వాటిన్నింటిపైనా గత ఏడాదిన్నర కాలం నుండి సమగ్రంగా విచారణ చేయిస్తాన్నామని చెప్పారు. ఈ ఏడాదిలో అప్పుడు భూ అక్రమాలకు పాల్పడిన వారందరు ఫలితం అనుభవిస్తారని అన్నారు. గత ఏడాది నకిలీ మద్య నామ సంవత్సరంగా సాగిందని, నకిలీ మద్యం కేసులో ఉన్న వ్యక్తులంతా జైలు కెళ్లారని, ఈ ఏడాది భూ అక్రమార్కుల వంతు అని అన్నారు. అదే విధంగా రెవెన్యూ వ్యవస్థ పూర్తి స్థాయిలో ప్రజలకు అనుకూలంగా మార్చేందుకు ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నామని, ఈ ఏడాది మరిన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ ఉద్యోగుల పని విధానాన్ని మెరుగుపరిచేందుకు సర్ ప్రైజ్ విజిట్స్ చేస్తామని చెప్పారు. అయితే క్షేత్ర స్థాయి సిబ్బంది కొరత కొంత మేరకు ఉందని, వార్డు సచివాలయాలు, గ్రామ సచివాలయాల్లోని అదనపు ఉద్యోగులను రెవెన్యూ శాఖలోకి తీసుకునేందుకు ఒక కమిటీ నియమించినట్లు చెప్పారు. శుక్రవారం నుండి తొమ్మిదో తేదీ వరకు 21 లక్షల 80 వేల కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తున్నామని తెలిపారు. తొమ్మిదో తేదీన ఏదోకచోట పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారని తెలిపారు. రిజిస్ట్రేషన్ల శాఖలోనూ చాలా మార్పులు తెస్తున్నామని చెప్పారు. నకిలీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను రద్దు చేసే అధికారం కలెక్టర్లకు ఇస్తున్నట్లు చెప్పారు. డబుల్ రిజిస్ట్రేషన్లు ఏమాత్రం ఉపేక్షించేది లేదన్నారు. అందుకే ఈ ఏడాది భూ నామా సంవత్సరంగా తాను బావిస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ ఫిర్యాదులకు సంబంధించి పూర్తి స్థాయిలో పరిష్కారం చూపిస్తామని, అయితే చాలా అంశాలు రెవెన్యూ పరిధిలో లేనివి వస్తున్నాయని చెప్పారు. ఏఐ, బ్లాక్ చెయిన్ టెక్నాలజీని ఉపయోగించి భూ వివాదాలను జీరో స్థాయికి తీసుకొచ్చేలా పాలన చేస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# పుతిన్‌కు షాకిచ్చిన అమెరికా..

డ్రోన్లతో దాడికి ఉక్రెయిన్ ప్రయత్నించిందని రష్యా వెల్లడించింది. దీనిని ఉగ్రదాడిగా పేర్కొంది. ఉక్రెయిన్ ప్రయోగించిన డ్రోన్లను అన్నింటినీ నిర్వీర్యం చేశామని, నివాసానికి ఎటువంటి నష్టం కలగలేదని పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ మేరకు వీడియో దృశ్యాలను విడుదల చేసింది. అయితే ఈ వ్యాఖ్యలను ఉక్రెయిన్ ఖండించింది. ఇదంతా అవాస్తవమని పేర్కొన్న సంగతి తెలిసిందే. అయితే ఆ దాడిని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఖండించడం గమనార్హం. ఆ ఘటన గురించి పుతిన్ తనతో మాట్లాడినట్లు, ఇలాంటి ఘటనలను తాను ఉపేక్షించబోనని కూడా పేర్కొన్నారు.

# సప్లిమెంటరీ పరీక్షలు

టెక్నీషియన్, ఈసీజీ టెక్నీషియన్, కార్డియాలజీ తదితర కోర్సుల్లో ప్రవేశాలు పొందినవారు పరీక్షల్లో అనుత్తీరు?లైతే వార్షిక పరీక్షల సమయంలో నిర్వహించే సప్లిమెంటరీ పరీక్షలు రాసేవారు. ఈ విధానంలో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఏడాది వరకు వేచి ఉండడంతో పాటు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోలేకపోతున్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు విద్యార్థులు నష్టపోకుండా ఉండేలా 2025-26 విద్యా సంవత్సరం నుంచి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలని అధికారులు నిర?యించారు. ఈ మేరకు తాజాగా జారీచేసిన సప్లిమెంటరీ నోటిఫికేషన్ ప్రకారం ఫెయిలైన విద్యార్థుల నుంచి ఈనెల 5 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. సప్లిమెంటరీ పరీక్షలను ఫిబ్రవరి 2, 3, 4 తేదీల్లో నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు.

# పాక్ జైళ్లలో ఎంతమంది భారతీయులున్నారంటే..?

అమల్లోకి వచ్చింది. 1992 జనవరి 1 నుంచి ఏటా అణు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటున్నాయి. పౌర ఖైదీలు, మత్స్యకారుల జాబితాల ప్రకారం.. పాకిస్థాన్ చెరలో భారతీయులు, భారతీయులుగా పరిగణిస్తున్నవారు 257 మంది ఉన్నారు. వారిలో 58 మంది పౌర ఖైదీలు కాగా.. మిగతా 199 మంది మత్స్యకారులు. మన కస్టడీలో పాక్ జాతీయులు, పాక్ జాతీయులుగా పరిగణిస్తున్న వారు 424 మంది ఉన్నారు. అందులో 391 మంది పౌర ఖైదీలు కాగా.. 33 మంది జాలరులు. 2008లో చేసుకున్న ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం దౌత్య మార్గాల ద్వారా ఈ వివరాలను పంచుకున్నాయి.

# లబ్ధి పొందాలని కేసీఆర్ ప్రయత్నం : సీఎం రేవంత్

కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు అని చెప్పారు. తెలంగాణకు 299 టీఎంసీలు చాలని అంగీకరిస్తూ పదేళ్ల కాలానికి కేసీఆర్ సంతకం చేశారు. కేసీఆర్ పెట్టిన సంతకం ఏపీకి అడ్వాంటేజ్‌గా మారింది. అప్పుడు ఏపీకి 66శాతం, తెలంగాణకు 34 శాతం జలాలకు ఆయన అంగీకరించారు. తదుపరి బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పు రాకుండా వాయిదా వేయిస్తున్నారు. నదీపరివాహకం ప్రకారం చూస్తే.. కృష్ణా జలాల్లో తెలంగాణకు 71శాతం రావాలి. నదీ పరివాహకం ప్రకారం జలాలు కావాలని వాదించాల్సి ఉండగా.. కేసీఆర్ అలా అడగలేదు. కృష్ణాలో 299 టీఎంసీలకు కేసీఆర్ అంగీకరించారని ఇవాళ కేఆర్ఎంబీ అంటోంది.

### బీఆర్ఎస్ మనుగడ కష్టమని కేసీఆర్ గుర్తించారు..

అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో, ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పరాజయం పాలైంది. ఎన్నికల్లో వరుస ఓటములతో భారత రాష్ట్ర సమితి మనుగడ కష్టమవుతోందని కేసీఆర్ గుర్తించారు. మళ్లీ జలవివాదం రేపి, ఇరు రాష్ట్రాల మధ్య వైషమ్యాల సృష్టించి తన పార్టీని బ్రతికించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. దాంట్లో భాగంగా ఒక అబద్ధాల సంఘాన్ని ఏర్పాటుచేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని అపోహలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. పార్టీని బతికించుకునేందుకు మళ్లీ నీళ్ల సెంటి మెంట్‌ను వాడుకుంటున్నారు. చంద్రబాబు పేరు చెప్పి తెలంగాణలో మళ్లీ పార్టీని బతికించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు" అని సీఎం విమర్శించారు.

### పాలమూరు-రంగారెడ్డి డీపీఆర్ ఏడేళ్ల వరకు సమర్పించలేదు..

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేసీఆర్ ఏడేళ్ల వరకు డీపీఆర్ సమర్పించలేదు. డీపీఆర్ రూపొందించకుండానే రూ.27వేల కోట్లు ఖర్చు చేశారు. డీపీఆర్ రూపొందించలేదు కాబట్టి.. పర్యావరణ అనుమతులు కూడా రాలేదు. అనుమతులు లేని ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని పాలమూరు రంగారెడ్డిపై కేసులు వేశారు. సుప్రీంకోర్టులో కేసులు వేయడంతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సాగునీటి ప్రాజెక్టు కాదని అఫిడవిట్ వేశారు. తాగునీటి కోసం 7.15 టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్టు నిర్మిస్తున్నామని కోర్టుకు చెప్పారు. కమీషన్ల కోసం పంపులు, లిఫ్టుల కంపెనీలకు రూ.27వేల కోట్లు చెల్లింపులు చేశారు. ఎత్తిపోతల ప్రాజెక్టుల ద్వారా అయితేనే కమీషన్లు భారీగా వస్తాయని కేసీఆర్ కుట్ర చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జూరాల నుంచి నీటిని తీసుకునేలా రూపొందించారు. జూరాల నుంచి అయితేనే లిఫ్టులు ఎక్కువ పెట్టలేమని భావించిన కేసీఆర్ దాన్ని శ్రీశైలానికి మార్చారు. తల దగ్గర నుంచి నీరు తీసుకునేది వదిలేసి తోక దగ్గర నీళ్లు తీసుకునేలా డిజైన్ చేశారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 0.25 టీఎంసీలు మాత్రమే తీసుకునే దుస్థితి ఏర్పడింది. ఏపీ ప్రభుత్వం మాత్రం రోజుకు 13 టీఎంసీలు తరలించేలా ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నది. ఏపీలో పనిచేసిన ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా నియమించుకున్నారని ఆరోపిస్తున్నారు. ఆయనకు తెలంగాణలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై పూర్తి అవగాహన ఉన్నది. కేసీఆర్‌కు ఆహ్వానంపలుకుతున్నా.. శాసనసభలో చర్చ చేద్దాం రండి. సభలో మంచి సంప్రదాయాన్ని నెలకొల్పుదాం" అని సీఎం అన్నారు.

# రంగంలోకి సీబీఐ

డీఆర్‌డీవోకు చెందిన ఏడీఈ, ఇస్రో, హెచ్ఏఎల్, ప్రీమియర్స్ ఎక్స్‌ప్లోజివ్స్ లిమిటెడ్ తదితర సంస్థలకు మెయిల్స్ పంపాడు. ప్రధాని ప్రిన్సిపల్ కార్యదర్శి పేరును ప్రస్తావిస్తూ.. తనకు ప్రధాని మోదీ ఆశీస్సులు ఉన్నాయని పేర్కొన్నాడు. ఈ వ్యవహారంపై ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీబీఐ విచారణ ప్రారంభించింది. స్వప్రయోజనాల కోసం అతడు ప్రిన్సిపల్ కార్యదర్శితోపాటు ఏకంగా ప్రధాని పేరును దుర్వినియోగం చేసిన కేసుగా పరిగణించింది. అతడు తన వ్యక్తిగత మెయిల్ అకౌంట్ నుంచి మెయిల్స్ పంపినట్లు, పలువురు ఉన్నతాధికారులనూ వాటిలో ప్రస్తావించినట్లు గుర్తించింది. 2024 నవంబరులో అప్పటి ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ ఎండీ టీవీ చౌదరీ.. నిందితుడి మెయిల్స్‌కు స్పందించినట్లు తెలిపింది. అదే ఏడాది డిసెంబరులో పెంటగాన్‌లోని అమెరికా నేవీకి చెందిన వైస్ అడ్మిరల్ జార్జ్ ఎం వికాఫ్‌కు కూడా నిందితుడు మెయిల్ చేసినట్లు సీబీఐ గుర్తించింది. సున్నితమైన అంశంపై మెయిల్స్ పంపడం వెనక అతడి ఉద్దేశాలను వెలికితీయడంలో నిమగ్నమైంది.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

# వేద మంత్రాలతో రౌతు సూర్య ప్రకాశరావుకు ఆశీర్వచనాలు

## రౌతు నివాసంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు - ప్రముఖులు, నేతలు రౌతుకు శుభాకాంక్షల వెల్లువ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే,టీటీడీ బోర్డు మాజీ సభ్యులు, రుడా మాజీ చైర్మన్ రౌతు సూర్య ప్రకాశరావు ఇంట నూతన సంవత్సర వేడుకలు సందడిగా జరిగాయి. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వేలాదిగా తరలివచ్చి ఆయనకు పుష్పగుచ్చాలు అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. రౌతుసేన ఆధ్వర్యంలో గజమాలవేసి న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తెలిపారు. ఉదయం వేదపండితులు వేద మంత్రాలతో రౌతు సూర్య ప్రకాశరావుకు ఆశీర్వచనాలు అందచేశారు. రౌతు సేన ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. సీనియర్ నేత అయిన రౌతు సూర్య ప్రకాశరావుకు రాజమండ్రి సిటీ,రూరల్‌లో అభిమానులు కార్యకర్తలు నాయకులతో పరిచయాలు ఉండడంతో వారంతా కొత్త సంవత్సరం ప్రారంభం రోజున భారీ సంఖ్యలో తరలివచ్చి ఆయనపై తమకుగల అభిమానం, గౌరవం చాటుకున్నారు. వచ్చిన వారందరిని రౌతు ఆప్యాయంగా పలకరిస్తూ సాదర స్వాగతం పలికారు. కార్యక్రమంలో రౌతు వరుణ్, మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ, పెదిరెడ్ల శ్రీనివాస్, మాజీ ఫ్లోర్ లీడర్ పోలు విజయలక్ష్మీ, మార్తి లక్ష్మీ,అశోక్ కుమార్ జైన్, నందెపు శ్రీను, తలుపూరి ప్రసాద్,చెక్క వెంకటేశ్వరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తవ్వా రాజా, ఒంటెద్దుసూరిబాబు, అందనాపల్లి సత్యనారాయణ, మంచాల బాబ్జీ, ఇందిరా సత్యనగర్ అనంత లక్ష్మీ, కరీం ఖాన్, షేక్ హుస్సేన్ అలీ, సాయిబాబా, ఆరవ సురేష్, మానే దొరబాబు, బాలకృష్ణ, ఏఎస్ రవీంద్ర, సుధీర్ బాబు, కృష్ణవేణి, బొంత శ్రీహరి, పెంకే సురేష్, సుధారాణి, రాజు, కురిమిల్లి శ్రీను, మరడాపు శ్రీరాములు, దూర్వాసుల సత్యనారాయణ, కంది రాఘవ, రొక్కం త్రినాథ్, బిల్డర్ చిన్న, మింది నాగేంద్ర, గేడి అన్నపూర్ణరాజు, మార్గాని బుజ్జి, దుంగా సురేష్, యజ్జరపు మరిడయ్య, కోరుమిల్లి శ్రీను, యజరపు శ్రీను, కాటం రజనీకాంత్, పితాని కుటుంబరావు తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

డాక్టర్ గూడూరి శ్రీనివాస్ కార్యాలయంలో

# నూతన సంవత్సర సందడి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నూతన సంవత్సర సందర్భంగా రాష్ట్ర ప్రజలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయురారోగ్యాలతో ఉండాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందరమేుగా రాజమండ్రి తిలక్ రోడ్డు లోని వైయస్సార్ పార్టీ పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం మత విద్వేషాలు రెచ్చగొడుతుందని ఆరోపించారు. హిందూ ధర్మ పరిరక్షణ జరగడం లేదని ప్రతిపక్షాలపై వదంతులు సృష్టిస్తున్నారని అన్నారు. నిజమైన ధర్మ పరిరక్షణ వారి ప్రభుత్వంలోనే జరగడం లేదని ఆరోపించారు. ద్రాక్షారామంలో శివలింగం ధ్వంసం చేసిన సంఘటన దేవాలయంలో విభేదాలు వల్ల జరిగిందని దానిని ప్రతిపక్షాలకు ఆపాదించడం సమంజసం కాదని అన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ అంటూ అబద్ధాలు మాట్లాడడం దురదృష్టకరమైన అన్నారు. సంప్రోక్షణ జరగకుండా శివలింగం ప్రతిష్టించడం సరైన పద్ధతి కాదని అన్నారు. శాస్త్రృత్తంగా సంప్రోక్షణ జరిగిన తర్వాత శివలింగం పునః ప్రతిష్ట చేయాలని సూచించారు.

# జక్కంపూడి ఇంట ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి.. నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్న జక్కంపూడి రాజా... రాజమహేంద్రవరంలోని నివాసం వద్ద శుభాకాంక్షలు తెలియచేయటానికి వైఎస్ఆర్సిపి పార్లమెంట్ ఇన్చార్జి డాక్టర్ గూడూరీ శ్రీనివాసరావు దంపతులు, పెంకే సురేష్ కుమార్ దంపతులు, గాడాల గోల్డ్, విచ్చేసిన కార్యకర్తలు, అభిమానులు, నాయకులతో సందడి వాతావరణం నెలకొంది.

జిల్లా కలెక్టరేట్‌లో

# నూతన సంవత్సర వేడుకలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నూతన సంవత్సర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కీర్తి చేకూరిని జిల్లా అధికారులు, సిబ్బంది స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, జిల్లా ప్రజలు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. తాను ఇచ్చిన పిలుపు కు స్పందించి నోట్ పుస్తకాలు, విద్యార్థులకి ఉపయోగ పడే పుస్తకాలు అందచేయడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. నూతన సంవత్సర సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో అధికారులు మరింత నిబద్ధతతో, జవాబుదారితనంతో పనిచేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి పిలుపునిచ్చారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, అవి అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకతతో పాటు వేగం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా రెవెన్యూ అధికారి, కలెక్టరేట్ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్‌ను ఆయన ఛాంబర్‌లో పలువురు అధికారులు, అనధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కొత్త సంవత్సరంలో

# ఆదిత్య మరిన్ని విజయాలు పొందాలి

## - ఆదిత్యలో నూతన సంవత్సర వేడుకలు - కళాశాల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డికి సత్కారం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలలో రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పి గంగిరెడ్డి సత్కారంతో ప్రిన్సిపాల్ సిహెచ్ ఫణికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందరరేగా డాక్టర్ జివిఎస్ నాగేశ్వరరావు తన గురువు అయిన ఎస్పీ గంగిరెడ్డి, ఆదిత్య చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి మార్గదర్శకంతో ఎన్ఎస్ఎస్‌లో విజయం సాధించానని, ఈ సంవత్సరం హరిప్రియ రిపబ్లిక్ డే ఎంపిక అవ్వడం. ముదావహం అని చెప్పారు. డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరంలో ఆదిత్య కళా శాల నుంచి విద్యార్థులు మరిన్ని విజయాలు చేకూరాలని కోరుకుంటూ..2002లో ఇరువురు విద్యార్థులతో మొదలుపెట్టి, బీసీఏ వంటి కొత్త గ్రూపులతో, బహుళ జాతి కంపెనీలతో కలిసి ఎన్నో ఉద్యోగాలను విద్యార్థులకు ఇప్పించడం ఆధించక మాత్రమే సాధ్యమని, కఠిన శ్రమ ఉంటే టీం వర్క్ తో అన్ని విజయాలను సొంతం చేసుకోవచ్చని ఈ సందర్భంగా వారు చెప్పారు. తమ సిబ్బందికి నూతన సంవత్సరంలో వేనవేల విజయాలు సొంతం చేసుకోవాలనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆశావాదంతో ఎలా పైకి ఎదగాలో డాక్టర్ బిహెచ్వి రమాదేవి తన కవిత ద్వారా తెలియ జేశారు. తదుపరి అందరూ డైరెక్టర్ ఎస్పి గంగి రెడ్డిని సత్కరించారు. తదుపరి ప్రిన్సిపాల్స్ తమ సిబ్బందికి శుభా కాంక్షలు తెలియజేశారు.

విదేశీ భవన ముఖద్వారంతో

# బాబా ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** నగరంలో నూతనంగా జెమినీ గ్రౌండ్లో విదేశీ భవన (ఫారన్ కంట్రీ ) ముఖ ద్వారంతో ఏర్పాటుచేసిన బాబా ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ఈనెల 5వ తేదీ నుంచి నగర ప్రజలను అలరించనున్నది. బుధవారం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఎగ్జిబిషన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ నూతన సంవత్సరంలో పండగ వాతావరణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సందర్శించడం ద్వారా ప్రజలకు దైనందిన జీవితంలో తట్టుకొని ఒత్తుడులకతీతంగా ఆహ్లాదం కలిగిస్తోందన్నారు. ఎగ్జిబిషన్లో జయంట్ వీల్, క్రొకోడైల్, క్యాటర్ పిల్లర్, విదేశీ, స్వదేశీ వంటకాలు, ఫాన్సీ, ఫ్యాషన్, రోల్డ్ గోల్డ్, ఇత్తడి ఐటెంలు, మంచు ప్రపంచం(స్నో వరల్డ్) ఆహ్లాదకరమైన ప్రదర్శనలతో నగర ప్రజలను ఆకట్టుకుంటుందని ఎగ్జిబిషన్ అధినేతలు సుధాకర్, శ్రీనివాసులు తెలిపారు.

# కంపెషన్ కేర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం : వల్లూరి

## నక్కా చేతుల మీదుగా నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నిరుపేదలకు అనాథలకు వితంతువులకు కంపెషన్ కేర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వివిధ రకాల సేవలను అందిస్తామని వ్యవస్థాపకులు వల్లూరి చిన్నబాబు తెలిపారు. గురువారం మండలంలోని గాదరాడ గ్రామంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గుమ్ములూరు సర్పంచి, మాజీ ఎఎంసి చైర్మన్ నక్కా రాంబాబు చేతుల మీదగా స్వఛరేద సంస్థను ప్రారంభించడం చాలా సంతోషదాయకమని వల్లూరి తెలిపారు. ఈ సందర్భంగా వల్లూరి మాట్లాడుతూ గతంలో నిరుపేదలకు అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించమని,ఆనాథలు, వికలాంగులు, వితంతువులు, నిరాశ్రాయులు అయినవారి కోసం మరిన్ని సేవలు అందించడానికి ఈ స్వచ్ఛంద సంస్థ పనిచేస్తుందన్నారు.కందికట్ల జయకర్ మాట్లాడుతూ ఈ సంస్థ పేదల అభ్యున్నతికి కృషి చేస్తూ, పేద పిల్లలకు మరింత మెరుగైన విద్యను అందించడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. గుమ్ములూరు సర్పంచ్ నక్క రాంబాబు చేతుల మీదగా మీదగా మహిళలకు, వృద్దులకు దుస్తులు పంపిణి చేసారు. అనంతరం నక్కా రాంబాబు ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థ నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, మహిళలు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాంగ సంఘీయుల ఆత్మీయ సమావేశం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం సాయంత్రం 5 గంటలకు " దేవాంగ ఆత్మీయ సమావేశం "శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మండపం నందు నగర అధ్యక్షులు రొబ్బి విజయశేఖర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందరరేగా రొబ్బి విజయశేఖర్ మాట్లాడుతూ దేవాంగులు అన్ని రంగాలలో ముందుకు వెళ్ళాలని ఆకాంక్షించారు. దేవాంగుల దేవాంగ కార్పోరేషన్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఆంధ్ర రాష్ట్రంలోని దేవాంగుల ఉన్నతికి సంఘీయులు కృషి చేయాలని సూచించారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి కాలెపు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ దేవాం గులు రాజమండ్రిలో ఎన్నో వినూత్న కార్యక్రమాలు నిర్వహించాయని ముందు ముందు ఇంకా మంచి కార్యక్రమాలు నిర్వహించడానికి దేవాంగ యువత ముందుకు రావాలని కోరారు. అలాగే తమ తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చి దిద్దాలని కోరారు. ఈ సంవత్సరమంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.ఈ సందరంగా వివిధ రంగాలలో రాజమండ్రి కమిటీ సభ్యులు పుచ్చల రామకృష్ణ చాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర డైరెక్టర్ గాను, బళ్ళా శ్రీనివాసరావు రెడ్ క్రాస్ జిల్లా సభ్యులుగాను,పిచ్చిక అనిల్ కుమార్ ఎన్జీవో నగల అధ్యక్షులుగాను, బొమ్మన గౌరి శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ గాను వివిధ పదవులు పొందిన సందరరేగా అభినందన సత్కారం చేసారు. ఈ కార్యక్రమంలో ఉమారామలింగేశ్వర స్వామి కళ్యాణ మండపం అధ్యక్షులు గంపాసోమలింగే శ్వరరావు (బాబు), ద్వారా పార్వతీసందరి, కేకే సంజీవరావు, చింతా చలపతి,గంపా గిరిబాబు, బత్తుల రాజేశ్వరరావు,అల్లక సాంబ,నల్లా రామారావు, పూరి?మ ప్రసాద్,అల్లాడ సూర్య ప్రకాశరావు,చప్పటి జయలక్ష్మి,అల్లాడ శ్యామల, మావూరి బాబూరావు, ముప్పన శ్రీనివాస్,బళ్ళా సత్తిబాబు, బీర పద్మనాభ రావు,ఆకాశపు గోపాలరావు, అల్లంకి నాగేశ్వరరావు,చప్పటి సత్యనారాయణ, అల్లంకి మణికంఠ దేవాంగ సంఘీయులు హాజరయ్యారు.

భవిష్యత్ రాజకీయ చరిత్రలో

# మేడా శ్రీనివాస్ ప్రముఖ పాత్ర

## మేడా శ్రీనివాస్‌కు పలువరు ప్రముఖులు నూతన సంవత్సర శుభాకాంక్షలు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** 2026 నూతన సంవత్సర వేడుకలను పురష్కరించుకుని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఆర్పిసి అధినేత మేడా శ్రీనివాస్‌ను పార్టి సెక్యు లర్స్, అభినందనలు, శ్రేయోభిలాషులు పూలమా లలతో ముంచేత్తి వారి ఆనందాలను చాటుకున్నారు. ఈ సందర్బంగా జర్నలిస్ట్ మిత్రులు, కార్మికులు, యువతీ యువకులు అనేకమంది ప్రముఖులు మేడా శ్రీనివాస్‌ను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మేడా నిత్య సేవలను, ఆయన దాత్రుత్వాన్ని, భాదితుల పక్షాన ఆడగా నిలిచే మేడా ధైర్య సాహసాలను పలువురు కొనియాడారు. మేడా శ్రీనివాస్‌కు రాజకీయాల్లో అత్యున్నత స్థానం రాసిపెట్టి వుందని, భవిష్యత్ రాజకీయ చరిత్రలో మేడా శ్రీనివాస్ ప్రముఖ పాత్ర పోషిస్తారని, కొత్త చరిత్రలో మేడా శ్రీనివాస్‌కు చారిత్రిక స్థానం లిఖింప భడుతుందని, మేడా తోనే పేదరికం లేని సంపన్న సమాజాన్ని అన్ని వర్గాల ప్రజలు పొందుతారని అనేకులు, పెద్దలు మేడా శ్రీనివాస్ ఆశీర్వదించారు. అభినందనలను, పార్టి సెక్యులర్స్‌ను, శ్రేయోభిలాషులను, పార్టి శ్రేణులను ఉద్దేశిస్తు తన జీవితం ప్రజలకు, సమాజానికి అంకితం అని మేడా శ్రీనివాస్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పెంద్యాల కామరాజు, కొత్తపల్లి భాస్కర రామం, డివి రమణ మూర్తి, లంక దుర్గా ప్రసాద్, దుడ్డే సురేష్, వర్ధనపు శరత్ కుమార్, ఆర్ కే చెట్టి, దుడ్డే త్రినాద్, గుడ్ల దుర్గా ప్రసాద్, బసా సోనియా, ఎమ్‌డి హుస్సేన్, వాడపల్లి జ్యోతిష్, ద్వాదశి శ్రీనివాసరావు, సప్పా రాజు, బర్ల సతీష్, కొల్లి సిమ్మన్న, జక్కా నరేష్, శిరపరపు రామకృష్ణ, కొప్పాడ



# ఎడిటర్ వాయిస్

## ఇటు భోగాపురం.. పోలవరం.. అటు అమరావతి

ఏపీలో కూటమి ప్రభుత్వం భవిష్యత్తు ఆలోచనలు ఎంతో ఆశాజనకంగా ఉన్నాయి. అదే విధంగా ఒక నిర్దిష్టమైన కాల పరిమితిని పెట్టుకుని మరీ ఏపీలో కీలక ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఏపీ ప్రభుత్వం చూస్తోంది. దానికి రానున్న రెండేళ్ళను అత్యంత ప్రాముఖ్యమైనవిగా భావిస్తోంది. కూటమి ప్రభుత్వం 2024 లో అధికారంలోకి వచ్చింది. ఇక అభివృద్ధి ఫలితాలు అన్నీ 2026 నుంచి మొదలవుతాయని కూటమి పెద్దలు భావిస్తున్నారు. గత రెండేళ్ళుగా కూటమి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు పడిన శ్రమ అంతా 2026 నుంచి ఆచరణలోకి వస్తుందని జనాలకు సరైన ఫలితాలు అందుతాయని అంటున్నారు.

**భోగాపురంతో స్టార్ట్ :**

ఇక ఏపీలో అభివృద్ధి ఉత్తరాంధ్రా జిల్లాల నుంచే శ్రీకారం చుడుతుందని చెబుతున్నారు. 2026 జూన్ లో భోగాపురం నుంచి తొలి విమానం ఎగరనుంది. అంటే కొత్త ఏడాది మొదలైన తరువాత సరిగ్గా ఆరు నెలల తరువాత అన్న మాట. ఒక్కసారి భోగాపురం నుంచి విమానం ఎగిరితే కనుక దాంతో పాటే అభివృద్ధి కూడా అందుకుంటుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది. భోగాపురం విమానాశ్రయం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ డెస్టినీగా అభివృద్ధి చేస్తున్నారు. అతి పెద్ద ఎయిర్ పోర్టుగా కూడా ఇది మనుగడలోకి రానుంది.

పోలరం నెక్స్ట్ : ఇక 2026 లో భోగాపురం పట్టాలు ఎక్కితే 2027లో సరిగ్గా జూన్ నాటికి పోలవరం కూడా పూర్తి అయి అందుబాటులోకి వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ మేరకు ఆ దిశగా యాక్షన్ ప్లాన్ అంతా సాగుతోంది అని అంటున్నారు. ఇక పోలవరంలో కొత్త డయాఫ్రం వాల్ 1034 మీటర్లు నిర్మాణం జరిగి 83 శాతం పూర్తి అయింది అని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఇక పోలవరం ప్రాజెక్టు పనులు నేటికి 87 శాతం పూర్తి చేశామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఒక్క ఏడాదిలోనే నిర్వాసితుల కోసం 1, 894 కోట్లు విడుదల చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం పనులు చేస్తూ, 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తామని మంత్రి స్పష్టంగా చెబుతున్నారు.

అమరావతికి ముహూర్తం : ఇక ఇదే వరసలో ఏపీ రాజధాని అమరావతి కూడా 2028 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం గట్టి పట్టుదలగా ఉంది. ఆర్థిక వనరులకు ఇపుడు ఎలాంటి సమస్య లేదు, కేంద్రం సహకారం ఉంది.



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన డే వన్ నుంచి రాజధాని మీద పూర్తి ఫోకస్ పెట్టింది. దాంతో అమరావతి రాజధాని పనులు 2028 డెడ్ లైన్ గా పెట్టుకుని కంప్లీట్ చేసే ప్రాసెస్ అంతా శర వేగంగా సాగుతోంది అని అంటున్నారు.

ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# ఫ్రమ్ రాయలసీమ.. వయా నల్లమల.. మార్కాపురం స్టోరీ ఇదే..

ఏపీలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న రెండు జిల్లాల్లో మార్కాపురం జిల్లాకు చాలా చరిత్ర ఉంది. ఒకప్పుడు రాయలసీమలో అంతరాగేంగా ఉన్న మార్కాపురం 1970లో జరిగిన జిల్లాల పునర్విభజనలో ప్రకాశం జిల్లాలో కలిసింది. అలా రాయలసీమ నుంచి వేరుపడిన మార్కాపురం ప్రాంతం జిల్లా కేంద్రం ఒంగోలుకు సుదూరంగా ఉండటం వల్ల అభివృద్ధిలో వెనుకబడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అంతేకాకుండా నల్లమల అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న మార్కాపురం భౌగోళికంగా భిన్నంగా ఉంటుంది. రాయలసీమ నుంచి వేరుపడిన ప్రాంతం కోస్తా సంస్కృతిని అలవాటు చేసుకోలేక ఇబ్బందికరంగా ఇన్నేళ్లు నెట్టుకొచ్చిందని అంటున్నారు. దీంతోనే 55 ఏళ్లుగా ప్రత్యేక జిల్లా కోసం మార్కాపురం ప్రాంతీయులు ఉద్యమించారు. ఎట్టకేలకు వారి డిమాండ్ నెరవేరింది. జనవరి 1 నుంచి మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటుకు ప్రభుత్వం నోటిఫికేషన్ వెలువరించింది. ఈ జిల్లా పరిధిలో మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గంతోపాటు గిద్దలూరు, యర్రగొండపాలెం, కనిగిరి నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ నియోజకవర్గాలన్నీ ప్రకాశం జిల్లా పశ్చిమప్రాంత పరిధిలోకి వస్తాయి. గత 55ఏళ్లుగా ఈ ప్రాంతీయులు ప్రత్యేక జిల్లా డిమాండ్ వినిపిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల హామీ కావడంతో ఎట్టకేలకు మార్కాపురం జిల్లా ఏర్పాటైందని అంటున్నారు. గత ప్రభుత్వంలో కూడా మార్కాపురం ప్రత్యేక జిల్లా కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగాయి. కానీ, అప్పటి ప్రభుత్వం పార్లమెంటు నియోజకవర్గాన్ని ఒక జిల్లా చేయాలనే ప్రతిపాదనకే కట్టుబడి ఉండటం వల్ల మార్కాపురం జిల్లా ఏర్పాటు సాధ్యం కాలేదని చెబుతున్నారు. చంద్రబాబు ఎన్నికల హామీ ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవతో 55 ఏళ్లుగా తీరని కోరికగా మిగిలిన ప్రత్యేక జిల్లా ఏర్పాటవుతోంది. నిజానికి మార్కాపురం ప్రాంతానికి ప్రకాశం జిల్లాతో ఎటువంటి సంబంధం లేదని చరిత్ర చెబుతోంది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా 1970లో ఒంగోలు కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేశారు. 1972లో స్వాతంత్ర్య సమరయోధులు ప్రకాశం పంతులు పేరు మీద ప్రకాశం జిల్లాగా మార్చారు. ప్రస్తుత జిల్లాకేంద్రం ఒంగోలు, బాపట్ల జిల్లాలోకి వెళ్లిన చీరాల, పర్చూరు. అద్దంకి




ప్రాంతాలను అప్పట్లో గుంటూరు జిల్లా నుంచి విడదీశారు. కొండపి, కందుకూరు, కనిగిరి దర్శిలోని కొంత ప్రాంతాన్ని అప్పటి నెల్లూరు జిల్లా నుంచి ప్రకాశం జిల్లాలో కలిపారు.

**ఒకప్పుడు రాయలసీమ**

ప్రస్తుతం మార్కాపురం జిల్లాలో కలుస్తున్న గిద్దలూరు, మార్కాపురం, యర్రగొండపాలెం నియోజకవర్గాల్లో కొన్ని ప్రాంతాలను రాయలసీమలోని కర్నూలు జిల్లా నుంచి విడగొట్టారు. ఇలా పూర్తిగా వెనుకబడిన ప్రాంతాలతో ఏర్పాటైన కొత్త జిల్లా ప్రకాశం కేంద్రంగా కొందరు నాయకులు పొదిలి పట్టణాన్ని జిల్లాకేంద్రంగా చేయాలని డిమాండ్ చేశారు. కానీ, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో చక్రం తిప్పిన ఒక నాయకుడి పలుకుబడితో ఒంగోలు జిల్లాకేంద్రంగా చేశారని అంటున్నారు. ఆ తర్వాత పొదిలిని కనీసం డివిజన్ కేంద్రగానైనా చేయాలని డిమాండ్ వచ్చినా పట్టించుకోలేదు. ఒకప్పుడు మార్కాపురం కేంద్రంగా ఉన్న లోక్‌సభ నియోజకవర్గం కూడా పునర్విభజనలో రద్దయింది. అయితే రాయలసీమ నుంచి ప్రకాశం జిల్లాలో చేరిన తర్వాత ఆ ప్రాంత ప్రజల మనోభావాల్లో మార్పు వచ్చిందని చెబుతున్నారు. ఆయా దశల్లో పాలనా వికేంద్రీకరణ జరిగిన సందరాల్లో జిల్లాకేంద్రం సుదూరంగా ఉండటం సమస్యగా మారి పశ్చిమ ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లా చేయాలనే డిమాండ్ ఉదవేంచింది. వ్యయప్రయాసలకు చెల్లు మార్కాపురం ప్రాంతంలోని మారుమూల గ్రామాలకు వెళ్లాలంటే అధికారులకు, ప్రజాప్రతి నిధులకు రోజంతా సరిపోతుంది. ప్రజలు జిల్లా కేంద్రానికి రావాలంటే చాలా వ్యయప్రయాసలకు లోనవుతున్నారు. ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలుకు గిద్దలూరు 140 కి.మీ, పుల్లలచెరువు మండలం 120 కి.మీ దూరంలో ఉన్నాయి. ఇక అటవీ ప్రాంత గ్రామాలకు అధికారులు కానీ, ఆయా సందరాల్లో పాలక ప్రజాప్రతినిధులు వెళ్లి రావాలంటే రెండు రోజులు పడుతుంది. దీంతో క్రమేపీ పశ్చిమ ప్రాంతవాసులు తమ ప్రాంతా న్ని ప్రత్యేక జిల్లా చేయాలని గట్టిగా డిమాండ్ చేస్తూ వచ్చారు. ఇలా 55 ఏళ్లుగా మార్కాపురం ప్రాంత ప్రజలు కోరుకుంటున్న ప్రత్యేక జిల్లా కూటమి ప్రభుత్వంలో నెరవేరడం నిజంగా ఒక చారిత్రాత్మక నిర?యంగానే చెబుతున్నారు. ప్రత్యేక జిల్లా కోసం ఉద్యమం మార్కాపురం జిల్లా సాధన సమితి పేరుతో పార్టీలకతీతంగా ప్రజలు ఐక్యకార్యాచరణతో ఆందోళన చేపట్టారు. కొన్నినెలల పాటు ఉద్యమం సాగింది. ఆ సమయంలో లోక్‌సభ నియోజకవర్గాల వారీగానే కొత్త జిల్లాల ఏర్పాటు జరుగుతుందని ఒకచోట గాడితప్పితే మిగిలిన చోట ఇబ్బంది వస్తుందని మాజీ సీఎం జగన్ చెప్పడంతో మార్కాపురం జిల్లా ఏర్పాటు కాలేదని అంటున్నారు. స్థానికుల డిమాండ్‌కు అనుగుణంగా లోక్‌సభలతో సంబంధం లేకుండా కొన్ని నియోజకవర్గాలను మార్చారని, బాపట్ల లోక్‌సభలో ఉన్న ఎస్ఎన్‌పాడును ప్రకాశం జిల్లాలో వెంకటగిరి నియోజకవర్గంలోని కొన్ని మండలాలను నెల్లూరు జిల్లాలో ఉంచిన విషయాన్ని మార్కాపురం ప్రాంతీయులు గత ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా ప్రత్యేక జిల్లా డిమాండ్ నెరవేరలేదని చెబుతున్నారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు మార్కాపురం ప్రాంతీయుల మనోభీష్టానికి అనుగుణంగా ఎన్నికల్లో ప్రత్యేక జిల్లా ఏర్పాటుకు హామీ ఇవ్వడంతో ఎట్టకేలకు కొత్త జిల్లా ఏర్పాటు అవుతుంది. దశాబ్దాల ఉద్యమానికి ఎండ్ కార్డు పడిందని అంటున్నారు. రెండు రెవెన్యూ డివిజన్లు, 21 మండలాలతో మార్కాపురం కొత్త జిల్లాగా ఏర్పాటు అవుతోంది. మార్కాపురం డివిజన్ లో 15 మండలాలు, కనిగిరి డివిజన్ లో ఆరు మండలాలు ఉన్నాయి. గతంలో కనిగిరి డివిజన్ లో ఉన్న పొదిలి, కొనకనమిట్ల మండలాలను మార్కాపురం డివిజన్ లో చేర్చారు. ఈ నిర?యం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అటు ప్రభుత్వ ఉద్యోగులు సైతం మార్కాపురం కొత్త జిల్లా ఏర్పాటును స్వాగతిస్తున్నారు. గతంలో జిల్లా కేంద్రం నుంచి మార్కాపురం ఏరియా వెళ్లలంటే ఎంతో వ్యవ ప్రయాసకు గురికావాల్సి వచ్చేదని, కూటమి ప్రభుత్వం ఆ కష్టాలకు చెక్ పెట్టిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# మోడీ బాబు పవన్ జగన్... 2026 ఎలా ఉండబోతోంది..?

దేశ రాజకీయాల్లో అజేయుడిగా ఉన్నారు నరేంద్ర మోడీ. 2014లో ఆయన ప్రధాని అయిన దగ్గర నుంచి విజయాలనే తన అలవాటుగా చేసుకున్నారు. మూడు సార్లు ప్రధానిగా ఆయన ఇప్పటికి ఉన్నారు. నాలుగవ సారి ఆయనే ప్రధాని అని బీజేపీతో పాటు మిత్రులు మద్దతుదారులు అంటున్నారు. ఇక 2025 చెప్పాలీ అంటే మోడీ నామ సంవత్సరంగా సాగింది. దేశంలో ఎక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరిగినా బీజేపీ విజయం సాధించింది. బీహార్ తో బంపర్ విక్టరీ కొట్టింది. లోకల్ బాడీ ఎన్నికల్లో తనకు తిరుగులేదని చాటింది. దాంతో మోడీ నాయకత్వం మీద ప్రజలకు మరింత నమ్మకం గురి కుదిరిన ఏడాదిగా 2025 ని అంతా చెప్పుకుంటున్నారు. ఇక 2026 లో అదే హవాను నరేంద్ర మోడీ చూపిస్తారా ఆయన జాతకం ఎలా ఉంది అన్నది తెలుసుకోవాలని అందరికీ ఉత్సుకతగా ఉంటుంది కదా.

**మోడీ స్పీడ్ ఆగదు :**

మోడీ జోరు 2026లోనూ అలాగే కొనసాగుతుందని జ్యోతీష్యులు చెబుతున్నారు. ఆయన మహా రాజయోగానికి తిరుగులేదని చెబుతున్నారు. మోడీ మార్క్ అప్రతిహత విజయాలు అలాగే నమోదు అవుతూంటాయని అంటున్నారు. ఇక చూస్తే ఈ ఏడాది పశ్చిమ బెంగాల్ వంటి కీలక రాష్ట్రంలో ఎన్నికలు ఉన్నాయి. ఈ స్టేట్ ని కైవశం చేసుకోవాలని బీజేపీ 2021లోనే భారీ స్కెచ్ గీసింది కానీ బలమైన ప్రతిపక్షం అయింది. అయిదేళ్ళ తరువాత బీజేపీ కోరిక ఈ ఏడాది తీరుతుందని విశ్వాసంతో ఉంది. మోడీ జాతకం కూడా తిరుగులేదని చెబుతున్న వేళ అందరి ఫోకస్ బెంగాల్ రిజల్ట్ మీద ఉంది.

సైకిల్ కి నో బ్రేక్స్ : మోడీ తర్వాత వెంటనే గుర్తుకు వచ్చేది ఏపీనే. ఏపీలో సీనియర్ మోస్ట్ లీడర్ చంద్రబాబు నాలుగవ సారి సీఎం గా ఉన్నారు. ఆయన పాలనలో కూటమి ప్రభుత్వం గత ఏడాదిన్నరగా సాగుతోంది. 2025 లో ఒక విధంగా బాబు పాలనలో స్పీడ్ పెంచేశారు. అభివృద్ధిని తనదైన మార్క్ లో చూపిస్తూనే సంక్షేమానికి పెద్ద పీట వేశారు. ఇదే దూకుడుతో 2026 లోనూ కొనసాగుతామని టీడీపీ ధీమాగా ఉంది. బాబు జాతకం చూస్తే ఆయన సారథ్యంలో సైకిల్ కి బ్రేకులు ఉండవని స్పీడ్ గా దూసుకుని పోతుందని అంటున్నారు. కూటమి ప్రభుత్వాన్ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా మరింత ప్రతిభావంతంగా బాబు నడిపిస్తారు అని



అంటున్నారు. ఈ ఏడాది బాబు ప్రభుత్వానికి మంచి అంతా జరుగుతుందని ఇబ్బందులు ఏ వైపు నుంచి కూడా ఉండే చాన్స్ లేదని అంటున్నారు. మరి లోకల్ బాడీస్ కి ఎన్నికలు ఇదే ఏడాది ఉన్నాయి. 2024 ఎన్నికల్లో చూపించిన మార్క్ ని బంపర్ విక్టరీని కంటిన్యూ చేయాలని కూటమి పెద్దలు చూస్తున్నారు. ఆ ఫలితాల విషయంలో అయితే ఆసక్తి మరింతగా పెరుగుతోంది.

**పవన్ మహర్జాతకుడు** : ఇక ఏపీలో ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ జాతకం 2026లో మరింతగా మేలు చేసేదిగా ఉండబోతుంది అని అంతా చెబుతున్నారు. ఆయనది మకర రాశి. ఈ ఏడాది మకర రాశికి అంతా సానుకూలమైన ఫలితాలే ఉన్నాయి. పట్టిందల్లా బంగారమే అవుతుంది అని చెబుతున్నారు. దాంతో పాలనాపరంగానే కాదు రాజకీయంగానూ పవన్ జోరు ఎక్కడా ఆగదని తగ్గేదే లేదని అంటున్నారు. స్థానిక ఎన్నికల్లో జనసేన సత్తాను చాటాలని సైనికులు అంతా ఎదురుచూస్తున్న వేళ సేనాని అదుతేమైన జాతకం వారికి ఎంతో సంతోషాన్ని తెచ్చిపెడుతోంది.

# క్రైం వాయిస్

## ముగ్గురు పిల్లలకు విషమిచ్చి చంపి తండ్రి ఆత్మహత్య



**ఉయ్యాలవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** నంద్యాల జిల్లాలో ఉయ్యాలవాడ మండలంలో దారుణం చోటుచేసుకుంది. ఓ తండ్రి తన ముగ్గురు పిల్లలకు విషం కలిపిన కూల్ డ్రింక్ తాగించి చంపి ఆపై తానూ ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై రామిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తుడుములదిన్నె గ్రామానికి చెందిన వేములపాటి సురేంద్ర (35) తన ముగ్గురు పిల్లలు కావ్యశ్రీ (7), జ్ఞానేశ్వరి(4), సూర్యగగన్(2)లకు విషం కలిపిన కూల్‌డ్రింక్‌ను తాగించాడు. అనంతరం తాను కూడా ఉరివేసుకున్నాడు. ఆగస్టు 16న సురేంద్ర భార్య మహేశ్వరి(32) అనారోగ్యంతో ఆత్మహత్య చేసుకుంది. అప్పటి నుంచి మానసికంగా ఇబ్బంది పడుతున్న సురేంద్ర.. తన ముగ్గురు పిల్లలను చంపి తాను కూడా బలవన్మరణానికి పాల్పడ్డాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

### ఆస్తి కోసం..

## పెద్దమ్మను హత్య చేసిన రౌడీషీటర్

**ఖమ్మం (నేర విభాగం), విశ్వం వాయిస్ న్యూస్ :** ఓ రౌడీ షీటర్.. ఆస్తి వివాదం నేపథ్యంలో సొంత పెద్దమ్మనే హత్య చేసిన ఘటన ఖమ్మం నగరంలో గురువారం జరిగింది. మరిది కొడుకు కత్తితో దాడి చేయడంతో మోటె రాములమ్మ(70) అక్కడికక్కడే మృతి చెందింది. సంచలనం కలిగించిన ఈ ఘటనపై ఖమ్మం మూడో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నాతర్లగూడెం గ్రామానికి చెందిన మోటె యాదగిరి కుటుంబం సుమారు 50 ఏళ్ల క్రితం ఖమ్మం వలస వచ్చి.. బొక్కలగడ్డ ప్రాంతంలో నివాసం ఉంటోంది. యాదగిరి కుటుంబానికి వారి స్వగ్రామంలో 27 ఎకరాల భూమి ఉంది. సోదరులతో ఆ భూమి వివాదం కోర్టులో ఉంది. యాదగిరి మృతి చెందినా వివాదం ఇంకా కొనసాగుతూనే ఉంది. యాదగిరి సోదరుల్లో ఒకడైన వీరయ్య కుటుంబం ఖమ్మంలోని వెంకటేశ్వరనగర్‌లో నివాసం ఉంటుంది. వీరయ్య మృతితో అతని కుమారుడు శేఖర్ వివాహం రాములమ్మ చేసింది. వివాదం ముగించి తనకు భూమి ఇప్పించాలని గత ఐదేళ్లుగా శేఖర్ కోరుతున్నాడు. నాలుగు నెలల క్రితం పెద్దల వద్ద పంచాయతీ పెట్టినా పరిష్కారం కాలేదు. ఈ క్రమంలో గురువారం యాదగిరి ఇంటికి వచ్చిన శేఖర్ ఇంటి ముందు మిర్చి తొలకలు తీస్తున్న పెద్దమ్మ రాములమ్మపై కత్తితో విచక్షణారహితంగా దాడి చేశాడు. మెడ, ఛాతి, చేతులపై కత్తితో పొడవడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె కేకలు విని దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన బండ మహేశ్ పై కూడా శేఖర్ దాడి చేశాడు. రాములమ్మకు కుమారుడు, ఇద్దరు కుమార్తెలున్నారు. కుమారుడు నరసింహారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్.. హైదరాబాద్‌లో 2,731 కేసులు నమోదు



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** నూతన సంవత్సరం సందరరేగా నగరంలోని మూడు కమిషనరేట్ల పరిధిలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో భారీగా వాహనాలను పట్టుకున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 2,731 మందిపై కేసులు నమోదు చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 1,198 మంది, సైబరాబాద్‌లో 928 మంది, రాచకొండ కమిషరేట్ పరిధిలో 605 మంది డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు.

## న్యూ ఇయర్ వేడుకల్లో విషాదం

### 16 మందికి అస్వస్థత.. ఒకరి మృతి

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** నూతన సంవత్సర వేడుకల్లో విషాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని భవానీనగర్‌లో న్యూ ఇయర్ సందరరేగా బుధవారం రాత్రి 17 మంది కలిసి వేడుకలు నిర్వహించుకున్నారు. మద్యం తాగి, బిర్యానీ తిన్నారు. అనంతరం 16 మంది అస్వస్థతకు గురయ్యారు. వీరిలో పాండు (53) మృతి చెందాడు. 15 మంది అపస్మారక స్థితికి చేరుకోవడంతో నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## ఈడీ దాడిలో భారీగా నగదు, ఆభరణాల స్వాధీనం

**దిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** నగదు అక్రమ చలామణి కేసు విచారణలో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) బుధవారం దేశ రాజధానిలో భారీగా నగదు, బంగారం, వజ్రాల ఆభరణాలు, రూ.కోట్లు విలువచేసే ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకుంది. హరియాణాకు చెందిన నేరగాడు ఇందర్‌జిత్ సింగ్ యాదవ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసు విచారణలో భాగంగా దక్షిణ దిల్లీలోని సర్వప్రియ విహార్‌లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. రూ.5.12 కోట్ల నగదు, రూ.8.8 కోట్లు విలువైన ఆభరణాలున్న సూట్‌కేసు, రూ.35 కోట్ల ఆస్తుల పత్రాలు స్వాధీనం చేసుకున్నట్టు ఈడీ తెలిపింది. నిందితుడైన ఇందర్‌జిత్ సింగ్ యాదవ్ యూఏఈ కేంద్రంగా అనేక అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని పేర్కొంది.

విశ్వం వాయిస్
VISWAMVOICE TELUGU DAILY
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
శుక్రవారం, 02 జనవరి 2026
www.viswamvoice.com





# ఈ నెల 13,14,15 తేదీల్లో కోనసీమ సంక్రాంతి ఉత్సవ్-2026

## కోటిపల్లి రేవు పెర్రిలో లోగో ఆవిష్కరించిన మంత్రి సుభాష్



**కె.గంగవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సంతోషాలకు స్వర్గసీమ... ఆనందాలకు చిరునామా మన కోనసీమ అనే నినాదంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13,14, 15 తేదీల్లో రామచంద్రపురం లోని వివిఎమ్ కళాశాలలో కోనసీమ సంక్రాంతి ఉత్సవ్-2026 నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు. ఈ సందరరేగా కోటిపల్లి రేవు లోని ఫెర్రీలో గోదావరి అందాలు మధ్య ఘనంగా సంక్రాంతి ఉత్సవ్ లోగో మంత్రి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా ఆవిష్కరించారు. కోనసీమ అందాలు, గోదావరి మమకారాలు, మన సంస్క ృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించనున్న ఈ కోనసీమ సంక్రాంతి ఉత్సవ్ సంబరాలు ప్రజలను ఎంతగానో అరవిస్తాయని పేర్కొన్నారు. మూడు రోజులపాటు జరగనున్న ఈ ఉత్సవాలను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా నిర్వహించడం అభినందనీయమ న్నారు. గత ఏడాది కూడా మూడు రోజులపాటు ఈ తరహా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించా మన్నారు. ఈ సందర్భంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి అని, ఈ పండుగకు కోనసీమ పెట్టింది పేరని అన్నారు. మన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేలా, అన్ని వర్గాల ప్రజలను అలరించేలా మూడు రోజులపాటు వివిధ రకాల పోటీలు, జబర్దస్త్ టీం షోలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలుతో సంక్రాంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశ విదేశాల్లో ఉన్న తెలుగువారంతా సంక్రాంతికి కోనసీమకు తరలివస్తారని, పచ్చని ప్రక ృతి ఒడిలో పండుగను ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో పలువురు అధికారులు పప్పుల మసేను వెంకన్న, కర్రి చిట్టిబాబు, సలాది నాయుడు మాస్టర్, చందమామ వాసు, కంచుమర్తి బాబురావు, ఆకేటి శ్రీకృష్ణ, రాజు, వసంత్, చీకట్ల సోమేష్, పెమ్మడి బీబీ సత్తిబాబు, సాపిరెడ్డి విశ్వనాథ బాలాజీ, గాలి మకర జ్యోతి, ఒప్పిశెట్టి నారాయణరావు, అవసరాల వెంకటరమణ, పలువురు జానపద కళా కారులు, విద్యార్థులు, కూటమి నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్‌కి నూతన సంవత్సర

# శుభాకాంక్షలు తెలిపిన పలువురు అధికారులు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భరా జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా అధికారులు, ప్రభుత్వ సిబ్బంది ప్రజలకు హృదయ పూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు పలువురు అధికారులు ప్రజలు నూతన సంవత్సర సందరరేగా జిల్లా కలెక్టర్ వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరం మీకు ఆరోగ్యం, ఆనందం, విజయాలతో నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. జిల్లా కలెక్టర్ సూర్తీదాయక నాయ కత్వం కింద జిల్లా అభివ ృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు మరింత వేగంగా కొనసా గాలని ఆకాంక్షిస్తున్నామని సిబ్బంది అన్నారు అందరి తరపున కొత్త సంవత్సరం మరింత ఉత్సాహభరి తంగా, ఫలప్రదంగా ఉండాలని మనసారా ప్రార్థిస్తున్నామన్నారు. జిల్లా ప్రజల సంక్షే మం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జిల్లా పరిపాలనా శాఖ, అనుబంధ శాఖలు సిబ్బం దికి హ ృదయ పూర్వక నూతన శుభాకాంక్షలు ఆయన తెలిపారు. గత ఏడాది జిల్లాలో పలు అభివ ృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు, అత్యవసరసేవల అమలు, విపత్తు నిర్వహణ వంటి విభాగాల్లో అధికారులు, ఉద్యోగులు చూపిన కృషి ప్రశంసనీయమన్నారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలందించడం పరిపాలనా వ్యవస్థ ప్రధాన లక్ష్యమన్నారు. కొత్త సంవత్సరంలో మరింత బాధ్యతతో, నిబద్ధతతో, సమన్వయం తో పనిచేసి జిల్లా అభివ ృద్ధిని కొత్త అంచులకు తీసుకెళ్లాలని తెలిపారు. అలాగే ప్రజల అవసరాలకు ప్రాధాన్యం ఇచ్చి, శాంతి భద్రతల పరిరక్షణలో సంక్షేమ పథకాల చేరువలో, సమగ్ర జిల్లా అభివ ృద్ధిలో అందరూ కలిసికట్టుగా పనిచేయాల న్నారు. జిల్లా ప్రజలందరికీ ఆరోగ్యం, సమృద్ధి, శాంతితో నిండి ఉండే నూతన సంవత్సరం కావాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

# రాష్ట్రం అభివృద్ధి బాటలో ప్రయాణించాలి

## ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్వగృహం వద్ద నూతన సంవత్సరం జోష్



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, కార్యకర్తల రాకతో కోలాహలంగా ఎమ్మెల్యే కార్యాలయం నియోజకవర్గ ప్రజలందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు కూటమి సంక్షేమ, అభివృద్ధి పాలనకు ప్రజలంతా మద్దతు పలకాలి నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖశాంతులతో విలసిల్లాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆకాంక్ష వ్యక్తం చేశారు. 2026 నూతన సంవత్సరం సందరరేగా వాడపాలెంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం రాజకీయ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, సామాన్య ప్రజలు వెల్లువలా తరలివచ్చి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ను కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ సంతోషాన్ని అందించాలని అన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అభివ ృద్ధి, సంక్షేమం అందిస్తూ సాగిస్తున్న పాలనకు ప్రజలంతా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం అభివృద్ధి బాటలో ప్రయాణించాలని, కొత్తపేట నియోజకవర్గం అభివృద్ధి చెందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



# పోస్టల్ శాఖ నూతన ఎస్పీగా శ్రీకర్ బాబు




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్‌గా ఎస్.శ్రీకర్ బాబు బాధ్యతలు చేపట్టారు. శ్రీకర్ బాబు ఏలూరు డివిజన్ నుంచి బదిలీపై అమలాపురం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ గా నూతన సంవత్సరంలో అమలాపురం లో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. తొలిసారిగా అమలాపురం విచ్చేసిన ఎస్పీకి పోస్టల్ ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. ఈ నూతన సంవత్సరం పోస్టల్ ఫ్యామిలి అందరికి శుభప్రదం గా ఉండాలని పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీకార్ బాబు ఆకాంక్షించారు. ఉద్యోగ బాధ్యతల స్వీకరణ అనంతరం పోస్టల్ ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# యువత విద్యతో పాటుగా క్రీడల్లో నైపుణ్యం కలిగి ఉండాలి : చైర్ పర్సన్ రాణి




**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** యువత విద్యతో పాటుగా క్రీడల్లో కూడా రాణించాలని ఆ క్రీడల వల్ల మానసిక ఉత్తేజాన్ని పెంపొందించుకోవడమే కాకుండా చురుకైనా చాలాకీ తనంతో జీవితంలో ఉన్నతమైన స్థితికి చేరుకుంటానికి ఎంతగానో దోహదపడుతుందని మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేరా యువ భారత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఆటల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలను ప్రిన్స్ పాల్ డాక్టర్ టి.కె.వి.శ్రీనువాసు ప్రారంభించారు. ఈ పోటీల్లో వాలీబాల్ మెన్స్ విభాగంలో రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మొదటి స్థానంలో నిలవగా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మండపేట రెండవ స్థానంలో నిలిచింది. కబడ్డీ ఉమెన్స్ విభాగంలో మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మొదటి స్థానంలో నిలిచింది .రన్నింగ్ ఉమెన్స్ విభాగంలో ఉమెన్స్ విభాగం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొత్తపేట కు చెందిన వీణ మొదటి స్థానంలో నిలవగా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మండపేట కు చెందిన పవిత్రరాణి,శ్రీ లక్ష్మి రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. రన్నింగ్ బాయ్స్ విభాగంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల రావులపాలెంకు చెందిన ప్రసాద్ కైవసం చేసుకోగా రెండో స్థానం కొత్తపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి జై పాల్ కైవసం చేసుకున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల సాయి మూడో స్థానంలో నిలిచాడు. షార్ట్ పుట్ ఉమెన్ విభాగం నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మండపేట కు చెందిన అనూష మొదటి స్థానంలో నిలవగా, నవ్య, పద్మ రెండు మూడు స్థానాల్లో నిలిచారు. షార్ట్ పుట్ మెన్స్ విభాగంలో కొత్తపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన జయ్ పాల్, ప ృధ్వీ రాజ్ మొదటి, రెండు స్థానాల్లో నిలువుగా మూడో స్థానంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మండపేటకు చెందిన రవి కైవసం చేసుకున్నాడు. బహుమతి ప్రధానం కార్యక్రమం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ.ఆనందరావు అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథులుగా మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతివాడ నూకదుర్గారాణి, రాష్ట్ర చైల్డ్ లేబర్ కార్పోరేషన్ చైర్మన్ వేటుకూరి సూర్యనారాయణరాజు హాజరై గెలుపొందిన విద్యార్థులకు షీల్డ్స్ , మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంను చక్కగా నిర్వహించిన వ్యాయామ అధ్యాపకులు సిహెచ్ చంద్రశేఖర్ ను ఇతర కళాశాల నుంచి విచ్చేసిన వ్యాయామ అధ్యాపకులు అరుణ కిషోర్, కనకరాజు, యువరాజులను కళాశాల సిబ్బంది మేరా యువ భారత్ సిబ్బంది సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువ భారత్ వాలంటీర్లు కె.ఈశ్వర్ గౌడ్, సరోజినీ, కళాశాల అధ్యాపకులు,అధ్యపకేతర సిబ్బంది, జిల్లా వ్యాప్తంగా క్రీడాకారులు హాజరయ్యారు.

# నూతన సంవత్సరంలో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ శాంతులతో ఉండాలి

## బండారు శ్రీనివాస్‌కు వెల్లువెత్తిన శుభాకాంక్షలు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** నూతన ఆంగ్ల సంవత్సరాది సందరరేగా కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్‌కు శు భాకాంక్షలు వెల్లువెత్తాయి. 2026 సంవత్సరాగమ నంతో వాడపాలెంలోని ఆయన స్వగృహం నాయ కులు, కార్యకర్తలతో కలకల్లాడింది. జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు ఆయనను కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ఈ సందరరేగా బండారు శ్రీనివాస్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అధికారులు నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### చైర్ పర్సన్ రాణికి

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పురప్రజలు

## అభిమానులు, కార్యకర్తలతో పోటెత్తిన కార్యాలయం



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణికి శుభాకాంక్షలు తెలుపడం కోసం వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పోటెత్తారు. రథం సెంటర్‌లోని ఆమె కార్యాలయానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చి ఆమెకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందరరేగా మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి ను రథం సెంటర్ వద్ద ఉన్న ఆమె కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, ఉద్యోగులు ఉపాధ్యాయులు, పురపాలక సంఘం ఉద్యోగులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, వివిధ సంఘాల నాయకులు, సువర్ణవర్తక సంఘం నాయకులు, ఆటో యూనియన్ నాయకులు, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది, మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే వేగుళ్ళ ఇంట నూతన సంవత్సర సంబరాలు

## నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన అభిమానులు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేటలో నూతన సంవత్సరం వేడుకలకు పురస్కరించుకుని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావుకు శుభాకాంక్షలు చెప్పేందుకు విశేష జనసంద్రం తరలి వచ్చారు. ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఇంట నూతన సంవత్సరం సంబరాలు అంబరాన్ని తాకాయి. ఆయన నివాసం ఉన్న రావిచెట్టు నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు కేపీ రోడ్డులో కార్యకర్తలు అభిమానులతో కోలాహలంతో జన సంద్రంల కనుల విందును చేసింది. మండపేట నియోజకవర్గం నలుమూలల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలివచ్చారు. మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయం, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, సర్పంచ్ లు, ఎంపిపి లు, వార్డు కౌన్సిలర్‌లు, గ్రామ పంచాయతీ కార్యదర్శిలు, సభ్యులు, డ్వాక్రా, మెప్మా, అంగన్వాడీ లు ప్రజా ప్రతినిధులు ఇలా ఉద్యోగులు, కార్మికులు, పారిశుధ్య కార్మికులు, ఔట్ సోర్స్ సిబ్బంది క్యూ కట్టారు. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఉదయం ఆరు గంటలకే ఇంటి వద్ద ప్రజలను కలుసుకున్నారు. వచ్చిన వారందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కుమారుడు వేగుళ్ళ అజయ్ బాబు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు వి.సాయి కుమార్ బాబులు కూడా అక్కడే ఉండి కార్యకర్తలు అభిమానులను పలకరిస్తూ శుభాకాంక్షలు అందజేశారు. వివిధ కుల సంఘాల నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు పూలమాలతో, దుశ్శాలువాలతో సత్కరించి ఆయనతో కేక్ కటింగ్ లు చేయించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే వేగుళ్ళ నియోజకవర్గ ప్రజలకు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కొత్త సంవత్సరంలో ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంతో, అష్టైశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### రాష్ట్రపతి చేతుల మీదుగా

# సోర్ ప్రామాణిక పత్రాన్ని అందుకున్న ఎంపీ హరీష్ బాలయోగి




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రపతి భవన్‌లో గురువారం నిర్వహించిన నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ నిర్వహించిన స్కిల్లింగ్ ఫర్ ఏఐ రెడీనెస్ (సోర్) లెర్నింగ్ మాడ్యూల్స్ ప్రామాణిక పత్రాన్ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి అందుకున్నారు. ఈ సందరరేగా హరీష్ మాట్లాడుతూ, రాబోయే దశాబ్దంలో కృత్రిమ మేధస్సు(ఏ ఐ) దేశ జీడీపీ, ఉపాధి అవకాశాలు, మొత్తం ఉత్పాదకతలో కీలక పాత్ర పోషించనుందని తెలిపారు. విద్యార్థులు సాంకేతికత, జ్ఞానం, నైపుణ్యాలను సమాజ సేవకు వినియోగించి, సవాళ్లకు పరిష్కారాలు కనుగొని, ఇతరులను సాధికారత కలిగించేలా ఉపయోగపడుతుందన్నారు. ఈ నూతన సంవత్సరం తొలి రోజున ఈ కార్యక్రమంలో పాల్గొనడమే కాకుండా రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా ఈ పత్రాన్ని అందుకోవడం సంతోషంగా ఉందని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే ఆనందరావుకి నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** నూతన సంవత్సరం సందరంగా అమలాపురం పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రజలు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నియోజ కవర్గంలోని అనేక మంది కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, అభిమానులు, ప్రజలు ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, శాంతి తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింత కృషి చేస్తానని తెలిపారు.

# ఆలయ శైలి కదంబం ప్రసాదం విశిష్టత...!

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆలయం శైలి కదంబం ప్రసాదం అనే మాట ఇటీవల కాలంలో బాగా ప్రాచుర్యంలోనికి వస్తోంది. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం రత్నగిరి శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం కూడా సంక్రాంతి వేడుకల్లో భక్తులకు ఆలయ శైలి కదంబ ప్రసాదాన్ని వితరణ చేస్తామని ఇటీవలె ప్రకటించింది. చాలా మంది తెలియని వారిలో అసలు ఆలయ శైలి ప్రసాదం అంటే ఏంటనే ఆసక్తి నెలకొంది. కదంబ అనే పదం తమిళ భాషా పదం. తమిళంలో 'కదంబం' అంటే సారూప్యమైన వస్తువుల కలగలుపు. లేదా వివిధ రకాల వస్తువులను కలిపిన శ్రావ్యత అని అర్థం. బీటురూటు, క్యారెట్, తురిమిన ఎండు కొబ్బరి, సొర కాయలు, బంగాళాదుంపలు, చిలకడ దుంపలు, క్యారెట్, చిక్కుడు కాయలు, బెండకాయలు, దొండ కాయలు, వంకాయలు, మునగ కాయలు, బ్రాడ్ బీన్స్, టమోటాలు, కాలీఫ్లవర్, బీన్స్, బ్రోకలీ, పచ్చి అరటి, ఉల్లిపాయలు, కరివేపాకు, పచ్చిమిర్చి, కొత్తిమీర, కరివేపాకు, పచ్చి అరటి, అరటి పండు వంటి మిశ్రమ కూర గాయలు, కంది పప్పు, జీడిపప్పు, వేరుశనగ పప్పు, శనగ పప్పు, పచ్చి బఠాణీలు వంటి దినుసులు, వెల్లుల్లి, కొత్తిమీర గింజలు, ఆవాలు, ఇంగువ, ఓక్రా, బియ్యం, వంట తైలం, నెయ్యి, పసుపు, చింతపండు గుజ్జు, మెంతి గింజలు, జీలకర్ర,ఇంగువ, నీరు, తదితర ఆహార పదార్థాలు, రుబ్బిన మసాలా వంటి సుగంధ ద్రవ్యాల మిశ్రమంతో కల కలిపి వండినప్పుడు రుచికరమైన పోషకమైన కదంబం భోజనం తయారు అవుతుంది. ఇది ఇండ్లలో బిసిబెలే బాత్ లాగానే ఉంటుంది. ఈ ఆహారం లంచ్ బాక్సులకు ఇది అనువైన ఎంపిక. దీనినే ఆలయ శైలిలో కదంబం ప్రసాదంగా తయారు చేసేటపుడు ఉల్లి, వెల్లుల్లి పాయలు, మసాలాలు లేకుండా తయారు చేస్తారు. అందువల్ల దేవాలయాల్లో వడ్డించే రుచి, శుచికరమైన కదంబ ప్రసాదం ఔతుంది. ఈ కదంబ ప్రసాదాన్ని కేవలం 45 నిమిషాల్లోనే వండి సిద్దం చేయెచ్చు. దసరా పండుగ 9 రోజుల్లో ఒక రోజున దేవి అమ్మ వారికి ఒక ప్రత్యేక నైవేద్యంగ్నాపు సమర్పిస్తారు. ఇక్కడ మాత్రమే కాదు భారత దేశం అంతటా వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల్లోని హిందూ మత సంప్రదాయ అనుసరణ ఆలయాలు, ఆధ్యాత్మిక కేంద్రాల్లో దేవుళ్ళకు ఆలయ శైలి కదంబం ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పిస్తారు. అలాగే భక్తులకు ఆహారంగా కూడా అందిస్తారు. ఇది శరీరానికి మంచిది. ఆరోగ్య ప్రదాయిని కూడా.



# జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా సర్వ ప్రజానీకానికి జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా నలు మూలల నుండి కాకినాడలోని పార్టీ కార్యాలయానికి తరలి వచ్చి తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పడంతో దానికి ఆయన తన ప్రతిస్పందనగా హర్షాన్ని వ్యక్తం చేశారు. జిల్లా ప్రజలు అందరికీ శుభాకాంక్షలు, క ృతజ్ఞతలు తెలుపుతూ పత్రికా ప్రకటనను విడుదల చేశారు. నాకు శుభాకాంక్షలు తెలపడానికి విచ్చేసిన ప్రతీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు, ప్రజలు, అభిమానులకు నా హ ృదయపూర్వక ధన్యవాదాలు. క ృతజ్ఞతలు. ఇంత భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి నాపై మీ అభిమానాన్ని, విశ్వాసాన్ని చాటి చెప్పినందుకు మీ అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు. మీ ప్రేమ, అభిమానం, ఆశీర్వాదాలు, ఆదరణే నాకు ప్రజాసేవలో ముందుకు కొనసాగేందుకు ప్రేరణగా నిలుస్తున్నాయి. ఎప్పటికీ మీ అందరి అభిమాన పాత్రునిగా, విస్వసనీయునిగా ఉండేందుకు పునరంకితం అవుతానని, మీ అందరికీ ఎప్పుడూ నేను అండగా ఉంటానని, ప్రజల కోసం, పార్టీ కోసం నిరంతరం మీతో కలిసి నడుస్తానని ఈ సందరరేగా తెలుపుతున్నానని కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామకుమార్ ప్రకటించారు.



# నూతన సంవత్సర వేడుకలతో జక్కంపూడి ఇంట కోలాహలం

**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** వైయస్ఆర్సీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా స్వగ ృహంలో నూతన సంవత్సర వేడుకలు ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులతో కోలాహలంగా జరిగాయి. గురువారం రాజమహేంద్రవరంలోని జక్కంపూడి రాజా స్వగృహానికి పలువురు వైకాపా నాయకులు, వివిధ శాఖల ఉద్యోగులు, కార్యకర్తలు అభిమానుల పెద్ద ఎత్తున విచ్చేసి నూతన సంవత్సర వేడుకలను వైభవంగా నిర్వహించారు. వివిధ జిల్లాల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విచ్చేసి, జక్కంపూడి రాజాకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పూల బుక్కేలు, పుస్తకాలు, పెన్నులు, మొక్కలు అందజేస్తూ, గజమాలలు వేసి సాలువలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేస్తూ, శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ నూతన సంవత్సర వేడుకలను వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందరరేగా రాజా మాట్లాడుతూ ప్రజలకు పాడి పంటలు కలిసి రావాలని, అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. అదేవిధంగా వైయస్సార్సిపి కేంద్రకమిటీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, జక్కంపూడి రాజా సతీమణి రాజశ్రీని పలువురు ప్రజాప్రతితులు, అధికారులు మర్యాదగా కలిసి పుష్పగుచ్చాలు అందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరు పాల్గొన్నారు.



# బత్తుల స్వగృహంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ స్వగృహం రాజమహేంద్రవరంలో పలువురు ప్రజా ప్రతినిధులు ఎన్డీఏ నాయకులు కోలహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం రాజానగరం, రాజమహేంద్రవరం అర్బన్, రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నుంచి వివిధ శాఖల అధికారులు, పలువురు ఎన్డీఏ నాయకులు, వీర మహిళలు బత్తుల స్వగృహానికి పెద్ద ఎత్తున విచ్చేసి పుష్పగుచ్చాలు, మొక్కలు, పుస్తకాలు, పెన్నులు బత్తులకు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సత్కరించారు. డాక్టర్ అడపా శ్రీనివాస్ ఆధ్వర్యంలో బూరుగుపూడి నుండి జనసైనికులు బైక్ ర్యాలీతో వెళ్లి రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, తోట పవన్‌లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం బత్తుల,అడపాను ఆప్యాయంగా అలింగనం చేసుకుంటూ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖమాత్యులు లోకేష్ లకు నూతన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ, అన్ని వర్గాల ప్రజల ఆదరణను పొందుతుందన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజల అభీష్టాలు సిద్ధించి, ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల కుటుంబ సభ్యులు, జిల్లా అధికారులు, పలువురు ఎన్డీఏ నాయకులు, జన సైనికులు, వీర మహిళలు అభిమానులు పాల్గొన్నారు.



# జనవరి 1న మళ్లీ పెరిగిన బంగారం ధరలు..!

**విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్త సంవత్సరం తొలి రోజునే బంగారం ధరల్లో పెరుగుదల కనిపించింది. గత మూడు రోజుల బేరిష్ ట్రెండ్‌కు బ్రేకులు చెబుతూ గురువారం పసిడి ధర స్వల్పంగా పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం 11.00 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర నిన్నటితో పోలిస్తే స్వల్పంగా పెరిగి రూ.1,35,060కు చేరుకుంది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర కూడా సుమారు రూ.150 మేర పెరిగి రూ.1,23,800కు చేరుకుంది (గోల్డ్, సిల్వర్ రేట్స్ ఆన్ జనవరి 1). వెండి ధర మాత్రం మరింతగా తగ్గింది. కిలో వెండి రేటు నిన్నటితో పోలిస్తే సుమారు రూ.1000 మేర తగ్గి రూ.2,38,000కు చేరుకుంది. సుంకాల ప్రభావం, ఫెడ్ వడ్డీ రేటు కోతపై పెరుగుతున్న అంచనాలు, కేంద్ర బ్యాంకుల పసిడి కొనుగోళ్లు వంటివి బంగారానికి మళ్లీ డిమాండ్ పెంచుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అయితే, నేడు ట్రేడింగ్ ఓ మోస్తరుగా ఉండటంతో బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు కూడా ఆ మేరకు పరిమితమయ్యే అవకాశం ఉందని అంటున్నారు. అయితే రోజులు గడిచే కొద్దీ మళ్లీ వీటి ధరలు మళ్లీ పెరగడం పక్కా అని చెబుతున్నారు.



ప్రధాన నగరాల్లో 10 గ్రాముల పసిడి (24కే, 22కే, 18కే) ధరలు
చెన్నై: రూ.1,36,140, రూ.1,24,400, రూ.1,03,750
ముంబై: రూ.1,35,060, రూ.1,23,800, రూ.1,01,290
ఢిల్లీ: రూ.1,35,210, రూ.1,23,950, రూ.1,01,440
కొల్కతా: రూ.1,35,060, రూ.1,23,800,రూ.1,01,290
బెంగళూరు: రూ.1,35,060, రూ.1,23,800, రూ.1,01,290
హైదరాబాద్: రూ.1,35,060, రూ.1,23,800, రూ.1,01,290
విజయవాడ: రూ.1,35,060, రూ.1,23,800, రూ.1,01,290
కేరళ: రూ.1,35,060, రూ.1,23,800, రూ.1,01,290
పూణే: రూ.1,35,060, రూ.1,23,800, రూ.1,01,290
వడోదరా: రూ.1,35,110, రూ.1,23,850, రూ.1,01,340
అహ్మదాబాద్: రూ.1,35,110, రూ.1,23,850, రూ.1,01,340

వెండి ధరలు:-
చెన్నై: రూ.2,56,000
ముంబై: రూ.2,38,000
ఢిల్లీ: రూ.2,38,000
కొల్కతా: రూ.2,38,000
బెంగళూరు: రూ.2,38,000
హైదరాబాద్: రూ.2,56,000
విజయవాడ: రూ.2,56,000
కేరళ: రూ.2,56,000
పూణే: రూ.2,38,000
వడోదరా: రూ.2,38,000
అహ్మదాబాద్: రూ.2,38,000

### లోక్‌భవన్‌లో న్యూఇయర్ వేడుకలు..

# పాల్గొన్న గవర్నర్ దంపతులు

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** లోక్‌భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. దర్బార్ హాల్‌లో జరిగిన వేడుకల్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సమీరా నజీర్ దంపతులు కేక్ కట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) విజయానంద్ దంపతులు.. గవర్నర్ దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. లోక్ భవన్ అధికారులు, సిబ్బంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# మూడో ప్రపంచ తెలుగు మహాసభలు.. పురస్కార గ్రహీతలు వీరే

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో జనవరి 3, 4, 5 తేదీల్లో శ్రీసత్యసాయి స్పిరిచ్యువల్ సిటీ ప్రాంగణంలో మూడో ప్రపంచ తెలుగు మహాసభలు వైభవంగా నిర్వహించనున్నట్టు పరిషత్తు అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ తెలిపారు. మహాసభల సందర్భంగా అత్యంత ప్రతిష్ఠాకర 'ఆంధ్ర శ్రీ - పూర్ణకుంభ పురస్కారాలు', సారస్వత సేవా పురస్కారాలు, జీవన సాఫల్య పురస్కారాలు ప్రదానం చేయనున్నట్టు చెప్పారు. పురస్కార గ్రహీతల వివరాలను గజల్ శ్రీనివాస్ వెల్లడించారు.

### రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినా

# ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు : ఉత్తమ్

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రూ.80 వేల కోట్లు అవసరమని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుపై రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినట్లు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చెప్పిందన్నారు. నీటి వాటాలపై అసెంబ్లీలో శుక్రవారం చర్చ జరగనున్న ద ృష్ట్యా 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఏపీ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు, ఇతరపథకాలపై ఉత్తమ్ వివరణ ఇచ్చారు. "పాలమూరు ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.80 వేల కోట్లకుపైగా కావాలి. రూ.80వేల కోట్ల ప్రాజెక్టుపై రూ.27వేల కోట్లు ఖర్చు చేస్తే 90 శాతం పూర్తయినట్టా? మేం వచ్చాక రూ.7 వేల కోట్లు ఖర్చు చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడు మట్టి తీయలేదని ప్రతిపక్షం దుష్ప్రచారం చేస్తోంది" అని ఉత్తమ్ మండిపడ్డారు.

# నూతన సంవత్సరం వేళ పాక్ డ్రోన్ కలకలం..

### ఐఈడీ, డ్రగ్స్ జారవిడిచి..

**విశ్వం వాయిస్ న్యూస్ :** నూతన సంవత్సరం వేళ.. నియంత్రణ రేఖ వెంబడి పాక్ డ్రోన్ కలకలం స ృష్టించినట్లు తెలుస్తోంది. భారత గగనతలంలోకి ప్రవేశించి ఐఈడీ, మాదక ద్రవ్యాలను జారవిడిచినట్లు సమాచారం. ఈ క్రమంలో భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయని అధికార వర్గాలు తెలిపినట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి. కథనాల ప్రకారం.. జమ్మూకశ్మీర్‌లోని పూంఛ్ సెక్టార్‌లోని నియంత్రణరేఖ వెంబడి ఈ ఘటన చోటుచేసుకుంది. ఖాదీ కర్మదా ప్రాంతంలోకి పాక్ డ్రోన్ చొరబడింది. దాదాపు ఐదు నిమిషాల పాటు అక్కడే చక్కర్లు కొట్టింది. ఈ క్రమంలోనే ఐఈడీ, మందుగుండు సామగ్రి, డ్రగ్స్‌ను జారవిడిచింది. డ్రోన్ కదలికలను గుర్తించిన వెంటనే భద్రతాధికారులు అప్రమత్తమయ్యారు. డ్రోన్ నుంచి జారిపడిన వస్తువులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఏదైనా ఉగ్రదాడి జరిగే అవకాశం ఉందా అనే కోణంలో ఖాదీ కర్మదాతో సహా పరిసర ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు ప్రారంభించారు. ఈ ఘటన పూంఛ్ ప్రాంతంలో జరగబోయే ఉగ్రదాడిలో భాగంగా అనుమానిస్తున్నామని ఓ అధికారి తెలిపారు. నూతన సంవత్సరంలో పాక్ మద్దతున్న ఉగ్రవాద గ్రూపులు జమ్మూకశ్మీర్‌లో దాడికి ప్లాన్ చేశాయని గతంలో నిఘా వర్గాలు సూచించాయన్నారు. ఈ నేపథ్యంలో భారత సైన్యం జమ్మూకశ్మీర్ పోలీసులతో కలిసి నియంత్రణ రేఖ వెంబడి గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

### బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తతల వేళ..

# మరో హిందువుపై దాడి

**విశ్వం వాయిస్ న్యూస్ :** బంగ్లాదేశ్ కొన్ని రోజుల్లో ఎన్నికలు జరగనున్న తరుణంలో హిందువులపై వరుస దాడులు జరుగుతున్నాయి. తాజాగా మరో హిందువును కొట్టి, నిప్పంటించిన ఘటన చోటుచేసుకుంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. షరియత్‌పుర్ జిల్లాకు చెందిన 50 ఏళ్ల ఖోకన్‌దాస్ తన పని ముగించుకొని ఇంటికి వెళ్తుండగా దాడి జరిగింది. ఒక మూక పదునైన ఆయుధాలతో దాడికి పాల్పడింది. తర్వాత నిప్పంటించింది. అయితే ఖోకన్ అక్కడి నుంచి తప్పించుకొని, పక్కనే ఉన్న చెరువులోకి దూకాడు. తర్వాత అతడిని స్థానికులు కాపాడారు. ఈ ఘటనను మానవ హక్కుల సంఘాలు తీవ్రంగా ఖండించాయి. కాగా.. షేక్ హసీనా గద్దె దిగిన తర్వాత బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ బాధ్యతలు చేపట్టారు. ఈ రాజకీయ అస్థిర వాతావరణంలో హిందువులపై వరుస దాడులు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల విద్యార్థి నాయకుడు షరీఫ్ ఉస్మాన్ బిన్ హాదీ హత్యతో తీవ్ర ఘర్షణలు చెలరేగాయి. ఆ క్రమంలోనే హిందూ వ్యక్తులు దీపూ చంద్ర దాస్, అమృత్ మండల్ ప్రాణాలు కోల్పోయారు. మరో ఘటనలో బజేంద్ర బిశ్వాస్ తన సహోద్యోగి చేతిలో చనిపోయాడు. అనుకోకుండా చేయి ట్రిగ్గర్‌కు తాకడంతో తుపాకీ పేలిందని నిందితుడు వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ వరుస ఘటనలను ప్రపంచదేశాలు ఖండిస్తున్నాయి.

# కొత్త సంవత్సరం వేళ స్విట్జర్లాండ్‌లో భారీ పేలుడు.. 40 మంది మృతి..

**విశ్వం వాయిస్ న్యూస్ :** నూతన సంవత్సరం వేళ స్విట్జర్లాండ్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ స్కీ రిసార్ట్ నగరం క్రాన్స్ మోంటానాలో గల ఓ బార్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 40 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఈ మేరకు స్థానిక అధికారిక వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరో 100 మందికి పైగా గాయపడినట్లు తెలిపాయి. మ ృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. బార్‌లో నూతన సంవత్సర వేడుకలు జరుగుతుండగా అర్ధరాత్రి 1.30 గంటలకు (స్థానిక కాలమానం ప్రకారం) ఈ పేలుడు చోటుచేసుకుంది. పేలుడు ధాటికి భారీగా మంటలు చెలరేగాయి. సమాచారమందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలిస్తున్నారు. ఈ ఘటనలో ఉగ్ర కుట్ర లేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. బాణసంచా కారణంగా ఈ పేలుడు సంభవించి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. స్విస్ ఆల్ప్స్ పర్వతశ్రేణుల నడుమ ఉన్న ఈ క్రాన్స్ మోంటానా నగరం ప్రముఖ పర్యాటక స్థలం. ఏటా డిసెంబరు-జనవరి సమయంలో ఇక్కడ పర్యాటకుల తాకిడి విపరీతంగా ఉంటుంది. గత కొంతకాలంగా ఇక్కడ కార్చిచ్చులు చోటుచేసుకుంటున్నట్లు సమాచారం.

# విమానం ఎక్కుతుండగా మద్యం వాసన..

### అదుపులోకి ఎయిరిండియా పైలట్




**విశ్వం వాయిస్ న్యూస్ :** విమానం ఎక్కుతుండగా మద్యం వాసన రావడంతో ఎయిరిండియా పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు. కెనడాలోని వాంకోవర్ ఎయిర్‌పోర్ట్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. పైలట్ నుంచి మద్యం వాసన వస్తోందని గమనించిన విమానాశ్రయ సిబ్బంది ఒకరు కెనడా అధికారులను అప్రమత్తం చేశారు. వెంటనే అతడికి బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయగా.. అందులో విఫలమయ్యాడు. దాంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ పైలట్ వాంకోవర్ నుంచి ఢిల్లీకి వెళ్లాల్సిన విమానాన్ని నడపాల్సి ఉంది. ఈ ఘటనతో అదికాస్తా ఆలస్యమైంది. డిసెంబర్ 23న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రాగా.. దీనిపై దేశీయ విమానయాన సంస్థ ఎయిరిండియా స్పందించింది. భద్రతా ప్రొటోకాల్స్‌ను పరిగణనలోకి తీసుకొని వేరే పైలట్‌కు బాధ్యతలు అప్పగించామని తెలిపింది. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, స్థానిక అధికారులతో టచ్‌లో ఉన్నామని పేర్కొంది. నిబంధనల ఉల్లంఘనను ఎట్టి పరిస్థితుల్లోను సహించబోమని స్పష్టం చేసింది.

# కొత్త ఆశలు... కొత్త సంకల్పాలు

○ ప్రజా సేవకుడిగా 2026లో మరింత పురోగతి సాధిస్తా..
○ ఎమ్మెల్యే ఆదిరెడ్డి కార్యాలయం వద్ద వేడుకగా నూతన సంవత్సర వేడుకలు
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్త ఆశలు... కొత్త సంకల్పాలతో మనమంతా ముందుకు సాగుదామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక తిలక్ రోడ్డులోని వారి కార్యా లయం వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడతూ ప్రజ లకు నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలిపారు. ప్రజలు వివిధ ఆనం దాలు - బాధలు ఎదుర్కొని 2026లో కొత్త ఆశలతో అడుగుపెట్టారని, అందరూ వారి రంగాల్లో వృద్ధి సాధిం చాలని ఆకాంక్షించారు. ప్రజా సేవకు డిగా తాను 2026లో మరింత పురోగతి సాధిస్తామన్నారు. యువత, మహిళలు, పేదలకు ప్రాధాన్యత ఇస్తామ న్నారు. ఈ కొత్త సంవత్సరంలో రాజమహేం ద్రవరం నగరంలో రోడ్లు, డ్రైనేజ్, ఆరోగ్యం, యువతకు ఉపాధి తదితర అంశాలపై మరింత దృష్టి సారిస్తామన్నారు. 2026లో అందరికి మంచి జరగాలని, వైసీపీ నష్టాలు సరిచేస్తూ అభివృద్ధి దిశగా ముందుకు వెళతామన్నారు. గత 5 సంవత్సరాల వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ అనేక నష్టాలు చవిచూసిందని విమర్శిం చారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నేతృత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో, ప్రధాని నరేంద్ర మోడీ మద్దతుతో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందన్నారు. ప్రజల సహకారంతో కూటమి ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ రాష్ట్రా న్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుం దన్నారు. రాజమహేంద్రవరం నగరాన్ని సురక్షితమైన, సాంస్కృతిక హబ్‌గా మలచడానికి కృషి చేస్తామని, రోల్ మోడల్ నియోజకవర్గంగా తీర్చిది ద్దుకుంటామన్నారు. కాగా రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం పరిధిలోని 42 డివిజన్ల కమిటీలు, ఆలయ కమిటీలు, ధార్మిక సంస్థల ప్రతినిధులు, ఆర్యాపరం, జాంపేట కో ఆపరేటివ్ పాలక మండలి సభ్యులు, పబ్లిక్ హెల్త్, మెప్మా, ఛాంబర్, హోమియోపతి డాక్టర్స్, ఆర్టీసీ కాలనీ పెద్దలు, ఆర్పీలు, మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్, అక్షర శ్రీ యాజమాన్యం, మున్సిపల్ కాంట్రాక్టర్లు, శిష్టకర్ణ సేవా సమితి, ఏపీటిఎఫ్, నగర పాలక సంస్థ ఆరోగ్య విభాగం, ఇంజినీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం, ఎక్సైజ్ శాఖ అధికారులు, లా అండ్ ఆర్డ్ పోలీసులు, బ్రహ్మ కుమారీలు, వామపక్షాలు, చందా సత్రం ఈవో, లీగల్ సెల్, ఎస్ఎల్ఎఫ్, ఏపీఎస్‌బిసిఎల్, అల్యూమినియం అసోసియేషన్, రాడ్ బెండిరగ్ యూనియన్, ఆర్ట్స్ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, డిఐ దిలీప్, ఎస్సీ సెల్, డిఎఫ్ఓ శాఖ అధికారులు, సిబ్బంది, సినిమా కళాకారులు, రుడా, ఏపీఈపీడిసిఎల్ అధికారులు, సిబ్బంది, ట్రాఫిక్, రైతు బజార్, సోమాలమ్మ ఆలయం, రెవెన్యూ, పోలీస్, సెప్టిక్ ట్యాంక్ యూనియన్, డీటిఓ, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ, దేవీచౌక్ వర్తక కమిటీ సభ్యులు, నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులు, పేపర్ మిల్లు కో అపరేటివ్ సొసైటీ, రజక సేవా సంఘం, నాళం వారి సత్రం సభ్యులు, వాటర్ సప్లై యూనియన్, టాక్సీ ఓనర్స్ అసోసియేషన్, తోపుడు బండ్లు తదితర యూనియన్, అసోసియేషన్ సభ్యులు అశేషంగా తరలి వచ్చి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు

జనవరి1 నుంచి31 వరకు కార్యక్రమాలు
ఇసుక రవాణాలో అధిక లోడింగ్‌పై పర్యవేక్షణ పెంచాలి - కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు-2026ను పురస్కరిం చుకుని (జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు) రహదారి భద్రతపై ప్రజలు, వాహనదారుల్లో విస్తృత అవగాహన కల్పించేలా క్షేత్ర స్థాయిలో సమగ్ర కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో "సడక్ సురక్ష అభియాన్" పోస్టర్లు, గోడపత్రికలను కలెక్టర్ కీర్తి చేకూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "శిక్షణతో భద్రత, సాంకేతికత ద్వారా పరివర్తన అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఇసుక రవాణా కోసం వినియోగిస్తున్న వాహనాల్లో పరిమితికి మించి లోడింగ్ చేయడం వల్ల ఇసుక రహదారు లపై జారి ప్రమాదాలు సంభవిస్తున్నాయని కీర్తి చేకూరి తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరా వృతం కాకుండా ఇసుక రవాణా చేసే విధానంలో అధిక లోడింగ్ జరగకుండా క్షుణ్ణంగా పర్యవేక్షణ చేయాలని రవాణా శాఖ అధికారులకు ఆదేశిం చారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా రవాణా శాఖ క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో పూర్తి నిబద్ధతతో పనిచేసి, హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ తప్పనిసరి, మద్యం సేవించి వాహనాలు నడప రాదు వంటి అంశాలపై ప్రజలకు, వాహనదారులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ అవగాహన కార్యక్రమాలు జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వ హించనున్నట్లు జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ సంపత్ కుమార్, ఎం.రవి కుమార్, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు పివివిడి సాయి కుమార్, ప్రణీత్, ఉమా మహేశ్వరరావు, రవాణా శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వాసంశెట్టి గంగాధర్‌కు ఐఎన్‌టియుసి నాయకుల శుభాకాంక్షలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఐఎన్టీయుసి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ వాసంశెట్టి గంగాధరరావు ఇంట గురువారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కార్మికనాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గంగాధరరావుకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.పుష్పగుచ్ఛాలు అందచేసి ,పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.ఐఎన్టీయుసీ నాయకులు, కార్యకర్తలు నాయకులు,ఆటో డ్రైవర్లు, కార్మికులు తరలిరావడంతో గంగాధరరావు నివాసం కొత్త సంవత్సరం రోజున కళకళలాడింది. ఈ సందర్భంగా వాసంశెట్టి కేక్ కట్ చేశారు. తనకు శుభాకాంక్షలు తెలియ చేసిన వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.



# ఫిబ్రవరి 28లోగా లైఫ్ సర్టిఫికెట్ల సమర్పణ చెయ్యాలి

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు డిటివో ఎన్.సత్యనారాయణ విజ్ఞప్తి - లైఫ్ సర్టిఫికేట్ సమర్పించేందుకు తరలి వచ్చిన ప్రభుత్వ పెన్షన్ దారులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఖజానా, లెక్కల సంచాలకులు, మంగళగిరి వారి ఉత్తర్వుల మేరకు రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నత పదవుల నుంచి వివిధ స్థాయిలలో పనిచేసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, కుటుంబ పెన్షన్ పొందుతున్న వారు తప్పనిసరిగా 2026 జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28 వరకు లైఫ్ సర్టిఫికెట్ (జీవన్ ప్రమాణ్) సమర్పించాల్సి ఉంటుం దని తూర్పు గోదావరి జిల్లా ఖజానా అధికారి ఎన్.సత్యనారా యణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం స్థానిక జిల్లా ఖజానా కార్యాల యంలో లైఫ్ సర్టిఫికెట్ ధృవీకరణ ప్రక్రియను ఆయన అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డీటీవో సత్యనారాయణ మాట్లా డుతూ, నిర్దేశిత గడువులో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించని పక్షంలో పెన్షన్ చెల్లింపుల్లో అంతరాయం కలిగే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు మరియు కుటుంబ పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్‌ను జీవన్ ప్రామాణ్ అప్లికేషన్, జీవన్ ప్రామాణ్ ఫేస్ అప్లికేషన్ ద్వారా ఆన్‌లైన్‌లో గానీ, లేదా సంబంధిత ఉప ఖజానా కార్యాలయంలో ప్రత్యక్షంగా హాజరై గానీ సమర్పిం చవచ్చని తెలిపారు. ఇప్పటికే లైఫ్ సర్టిఫికెట్ సమర్పించిన వారు కూడా జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28 లోపు మరోసారి తప్పని సరిగా సమర్పించాల్సి ఉంటుందని ఆయ న పేర్కొన్నారు. ఎవరికైన బయో మెట్రిక్ సమస్యలు, ఆరోగ్య కాం౼ణాలు లేదా మంచానికి పరిమిత౼మైన పరిస్థితుల్లో ఉన్న పెన్షనర్లు తమ వివరాలను ముందుగా సంబంధిత ఉప ఖజానా కార్యాల యానికి తెలియజేస్తే, ఖజానా సిబ్బంది స్వయంగా వారి నివా సానికి వెళ్లి లైఫ్ సర్టిఫికెట్ ధృవీకరణ చేపడతామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పదవీ విరమణ చేసిన ఉద్యోగులు మరియు కుటుంబ పెన్షన్ దారులు హాజరుకావడం ఆనందకరమని డిటివో సత్యనారాయణ తెలిపారు. ధృవీకరణకు వచ్చిన ప్రతి ఒక్కరికీ తగిన గౌరవ మర్యాదలు అందించాలని సిబ్బందికి స్పష్టమైన సూచనలు చేసినట్లు, అందుకు అనుసరించి ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ పెన్షనర్లు మరియు కుటుంబ పెన్షన్ పొందుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నిర్ణీత గడువులో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించి పెన్షన్ చెల్లింపుల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని డిటివో ఎన్. సత్యనారాయణ కోరారు.

## అవయవదానం పోస్టర్‌ను
# ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భంగా రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు), రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణలను కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెలేౌర్ అసోసియేషన్ (ది పిఎంపి అసోసియేషన్) సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రచురించిన అవయవ దానంపై అవగాహన పోస్టర్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు,జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పి.దేవానందం, మండల అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ ఖాన్,కార్యదర్శి మట్టా రమేష్, రాజానగరం మండల అధ్యక్షులు బుడ్డిగ అప్పారావు, కార్యదర్శి కాపా సత్యనారాయణ, ఏ సురేష్ బాబు,సుంకర శ్రీనివాస్, కోల లక్ష్మీనారాయణ, మేక జానకీరామయ్య, డి.వీర్రాజు, వీ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరంలో పజల జీవితంలో ఆనందం, సంతోషాలు కలగాలి

## టి.కే.విశ్వేశ్వరరెడ్డి ఇంట నూతన సంవత్సర వేడుకలు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గురు వారం ఉదయం నూతన సంవత్సరం సందర్భంగా రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్ తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి ఇంటికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ అరిగెల అరుణ కుమారి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కాకర్ల హరిబాబు, రాజమండ్రి సిటీ అధ్యక్షులు బాలేపల్లి మురళి, రాజమండ్రి రూరల్ నియోజకవర్గ కోఆర్డి నేటర్ జెటి రామారావు, నిడదవోలు నియోజకవర్గం కోఆర్డినేటర్ భద్రం దొర, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ నగర నాయకులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, సభ్యులు, రాజమహేంద్రి విద్యా సంస్థల ఉద్యోగులు, రాజమహేంద్రి రెడ్డి సంక్షేమ సంఘం ఆఫీస్ బేరర్స్, సభ్యులు, రాజమహేంద్రి ఆటో ఫైనాన్స్ అసోసియేషన్ ఆఫీస్ బేరర్స్, ఫైనాన్స్ ఓనర్లు, స్టేట్ ఆటో ఫైనాన్షియస్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మంగరాజు, వారి సమస్యల్లో పనిచేసే ఉద్యోగులు, సీతంపేట శెట్టిబలిజ సంఘం నాయకులు, తదితరులు వచ్చి శాలువాలు, పూలదండలు, పువ్వుల బొకేలతో సత్కరించి టీకే విశ్వే శ్వర్ రెడ్డికి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరం ఆంధ్ర రాష్ట్ర ప్రజల జీవితంలో ఆనందం, సంతోషాలు నింపాలని, ప్రజలు కన్న కలలు నిజమ వ్వాలని, అనుకున్నది సాధించాలని కోరు కుంటున్నాను. ప్రజలకు, వారి కుటుంబ సభ్యులకు, మన భారత దేశానికి ఈ సంవత్సరం సుఖ సంతోషాలు, శ్రేయస్సు, సమృద్ధి, సౌభాగ్యాలు కలగాలని ఆ భగవం తున్ని కోరుకుంటున్నాను అని అన్నారు.

# 207వ భీమా కోరేగాన్ విజయోత్సవం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమండ్రి అర్బన్ బీఎస్పీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం స్థానిక గోకవరం బస్టాండ్ దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన 207వ భీమా కోరేగాన్ విజయోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తూర్పుగోదావరి జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ ప్రెసిడెంట్ పట్నాల విజయ్ కుమార్, బహుజన్ సమాజ్ పార్టీ రాజమండ్రి అర్బన్ ఇంచార్జ్ అడ్వకేట్ ఇసుక పట్ల రాంబాబు, రాజమహేంద్రవరం అర్బన్ అధ్యక్షులు మోర్త మోహన్ కృష్ణ, రాజమండ్రి బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కొంకి రమేష్, రాజమండ్రి రూరల్ బహుజన్ సమాజ్ పార్టీ ఇంచార్జ్ కే.సూరిబాబు రాజమండ్రి రూరల్ వైస్ ప్రెసిడెంట్ బహుజన సమాజ్ పార్టీ ఎన్ కళ్యాణ్, కోటి, రాజానగరం బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు మోహన్, చీకురుమల్లి సూరిబాబు, ఆర్.పి.ఐ ట్రేడ్ యూనియన్ నాయకులు లాజర్ మరియు ప్రముఖ బుద్ధిష్ట్ నాయకులు మద్రి బాబ్జి, అడ్వకేట్ సిహెచ్ సుబ్బారావు, మద్రి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## మార్గాని భరత్ కార్యాలయంలో
# నూతన సంవత్సర వేడుకల సందడి





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం నగర వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మరియు మాజీ పార్లమెంటు సభ్యులు మార్గాని భరత్ రామ్ పాల్గొన్నారు. ఆయనకు వైయస్సార్సీపీ ప్రముఖ నేతలు,వార్డు స్థాయి నాయకులు, కార్యకర్తలు, సన్నిహితులు శ్రేయోభిలాషులు శాలువలు, పూల బొకేలు, పుష్ప మాలలతో ఆయనకు సమర్పించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భరత్ రామ్ మాట్లాడుతూ నగర ప్రజలు రాష్ట్ర ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్య ఐశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని,ఈ సమయంలో వైఎస్ జగన్ పాలనలో ప్రజలు ఉండి ఉంటే ఎన్నో అభివ ృద్ధి కార్యక్రమాలు, అలాగే ఆడపడుచులకు వాళ్ళ ఖాతాలో డబ్బులు జమ అయ్యి పండుగను కొత్త సంవత్సరాన్ని అందరూ ఆనందంగా జరుపుకుని ఉండే వారని, జగనన్న పార్టీ ప్రజల శ్రేయస్సు కోసం విద్యార్థుల భవిష్యత్తు కోసం అక్క చెల్లెమ్మల సాధికారత కోసం పోరాడుతూనే ఉంటుందని ఎల్లప్పుడూ ప్రజలకు మేము అందుబాటులో ఉంటామని రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలకు మరల జగనన్న ప్రభుత్వం వచ్చి మంచి రోజులు రావాలని ఈ కొత్త సంవత్సరం సందరరేగా మార్గాని భరత్ ఆకాంక్షించారు. ఈ వేడుకలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి నూతన సంవత్సర వేడుకలలో ఆనందంగా పాల్గొన్నారు.

## మార్గాని భరత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన
# జొన్నాడ విల్సన్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక విఎల్ పురం నగర వైఎస్ఆర్సీపీ కార్యా లయం నందు నూతన సంవత్సర వేడుకలు వైఎస్ ఆర్సిపి నగర పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్సీపీ జాతీయ అధికార ప్రతినిధి మరియు నగర పార్టీ అధ్యక్షుడు మార్గాని భరత్ రామ్ కు 14వవార్డు వైఎస్సార్సిపి నాయకుడు జొన్నాడ విల్సన్, (పండు) వార్డు నాయకులు భరత్ రామ్‌ను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భరత్ రామ్‌ను శుభాకాంక్షలు తెలిపిన వారిలో వార్డు నాయకులు కర్రి శ్రీను, కిల్లంపల్లి రాజు, కిలారి మోహన్, భోగారపు మహేష్, బోను నాగరాజు (పండు), తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డిని కలిసిన ఆదివాసీ నాయకులు



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రంపచోడవరం నియోజకవర్గం జిల్లా కేంద్రమైన పీఎంఆర్సి నందు ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయమన్నారు. ఈ సందర్భంగా శాలువతో ఘనంగా సన్మానం చేసామన్నారు. 2025 మెగా డీఎస్సీలో ఆదివాసి పట్టభద్రులకు ఉపాధ్యాయ ఉద్యోగాలలో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. భవిష్యత్తులో ప్రకటించబోయే డీఎస్సీలో కూడా ఇదే విధానం అమలు చేస్తే ఆదివాసీ నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిల్ ద్వారా తీర్మానం చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియమకాల చట్టం ప్రకటించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ఏపీ ఆదివాసీ జేఏసీ కోర్ కమిటీ సభ్యులు కంగాల శ్రీనివాస్,రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి చవలం శుభ కృష్ణ దొర, ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్,రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మడకం వరప్రసాద్ దొర, రాష్ట్ర సహాయ ప్రసార కార్యదర్శి పండా పవన్ కుమార్ దొర, కె.ప్రవీణ్ కె.రామకృష్ణ, బి.రామకృష్ణ, ఎస్.నాగేశ్వరరావు, కె.వెంకన్న దొర, కె.రమణారెడ్డి,ెక.సన్యాసిరెడ్డి, బి.రాజ్‌కుమార్ రెడ్డి, ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా మహిళా ప్రెసిడెంట్ దూసరి కనకదుర్గ, మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు, వై.నాగేశ్వరరావు, సిహెచ్.జగన్నాధరావు, కొండ దొరల సంఘం జిల్లా చైర్మన్ బండి వెంకటరమణ, ట్రెజరర్ జి.పెంటన్న దొర, గౌరవ అధ్యక్షులు కె.రాజబాబు, ఉపాధ్యక్షులు ఎస్.కృష్ణదొర, జాయింట్ ట్రెజరర్ ఎం.లవకుశ దొర, పెసా కమిటీ ఉపాధ్యక్షులు సారపు రాజన్న దొర మొదలైన వారు పాల్గొన్నారు.

సినీ వాయిస్ CINEMA




# రాజు అంటే రెబెలేరా.. రెబెల్ అంటే రాజేరా.!

## ప్రభాస్ స్పిరిట్ పోస్టర్ అదిరిపోయింది

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా క్రేజీ కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న చిత్రం స్పిరిట్. ఈ ప్రాజెక్ట్ అప్‌డేట్స్ కోసం ప్రభాస్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాది అక్టోబర్ 23న ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా ఒక చిన్న ఆడియో గ్లింప్స్ రిలీజ్ చేశారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజా సాబ్ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. మారుతి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. హారర్ కామెడీ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ సినిమా కోసం ప్రభాస్ ఫ్యాన్స్ ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, టీజర్స్, సాంగ్స్, ట్రైలర్స్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేశాయి. చాలా కాలం తర్వాత ప్రభాస్ ఎంటర్టైనర్ తో రాబోతున్నాడు. దాంతో ఈ మూవీ పై భారీ బజ్ క్రియేట్ అయ్యింది. ఇక ఈ సినిమా తర్వాత ప్రభాస్ సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడు. చేసింది తక్కువ సినిమాలే అయినా స్టార్ డమ్ సొంతం చేసుకున్నాడు దర్శకుడు సందీప్ రెడ్డి వంగ. విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన అర్జున్ రెడ్డి సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు. ఈ సినిమా బ్లాక్ బస్టర్ అయిన తర్వాత వరుసగా ఆఫర్స్ అందుకున్నారు కట్టాయి. అర్జున్ రెడ్డి సినిమాను బాలీవుడ్ లో కబీర్ సింగ్ టైటిల్ తో తెరకెక్కించి అక్కడ కూడా భారీ విజయాన్ని అందుకున్నాడు సందీప్. ఇక ఆ తర్వాత రణబీర్ కపూర్ తో చేసిన యానిమల్ సినిమా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇక ఇప్పుడు ప్రభాస్ తో స్పిరిట్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా టైటిల్ బయటకు వచ్చిన దగ్గర నుంచే సినిమాపై హైప్ క్రియేట్ అయ్యింది. ఇక ఊహించని విధంగా న్యూ గిఫ్ట్ గా పోస్టర్ ను విడుదల చేశాడు సందీప్. మాస్ మసాలా పోస్టర్ ను విడుదల చేశారు. ఈ పోస్టర్ అదిరిపోయింది. ఒంటినిండా గాయాలతో, నోట్లో సిగరెట్ తో, లాంగ్ హెయిర్ తో మాస్ లుక్ లో ప్రభాస్ అదిరిపోయాడు ఎదురుగా హీరోయిన్ త ృప్తి కనిపిస్తుంది.. షర్ట్ లేకుండా, అదిరిపోయే బాడీతో ప్రభాస్ కనిపించడం తో ఫ్యాన్స్ ఖుషి అవుతున్నారు.ఈ పోస్టర్ ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ గా మారిపోయింది.

## అతడు నాకు ప్రపోజ్ చేశాడు..

# వెంటనే ఓకే చెప్పేశాను.. అనుష్క..



టాలీవుడ్ హీరోయిన్ అనుష్క గురించి చెప్పక్కర్లేదు. ఒకప్పుడు తెలుగు, తమిళం భాషలో చక్రం తిప్పిన జేజమ్మ.. ఇప్పుడు సినిమాలకు దూరంగా ఉంటుంది. ఎప్పుడో ఒక సినిమా చేస్తూ ప్రేక్షకులను అలరిస్తుంది. చివరిసారిగా ఘాటి సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది. కానీ ఈ మూవీ అంతగా ఆకట్టుకోలేకపోయింది. సాధారణంగా సినీ పరిశ్రమలో కొంతమంది నటీమణులు స్టార్డమ్ సంపాదించడమే కాకుండా అటు ప్రేక్షకుల హ ృదయాలను కూడా శాసిస్తున్నారు. అలాంటి హీరోయిన్లలో అనుష్క శెట్టి ఒకరు. పాన్ ఇండియా సినీప్రియుల మనసులలో దేవసేనగా చెరగని ముద్ర వేసింది. అందంతోపాటు అదుతేమైన నటనతో జనాలను కట్టిపడేసింది. బాహుబలి సినిమాతో భారీ విజయాన్ని ఖాతాలో వేసుకున్న స్వీటీ.. ఆ తర్వాత మాత్రం సినిమాలు తగ్గించేసింది. కొన్నాళ్లు బ్రేక్ తీసుకున్న ఈ అమ్మడు.. ఇప్పుడు మరోసారి సినీప్రియులను అలరిస్తుంది. ఇటీవలే ఘాటీ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది. లేడీ ఓరియెంటెడ్ డ్రామాగా వచ్చిన ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది. ప్రస్తుతం అనుష్క అటు ఇండస్ట్రీలో.. ఇటు సోషల్ మీడియాలో సైలెంట్ అయ్యింది. ప్రస్తుతం ఆమె వయసు 40 సంవత్సారాలు. ఇప్పటికీ పెళ్లి మాటెత్తకుండా సింగిల్ గా ఉంటుంది. ఇదెలా ఉంటే.. గతంలో ఓ ఇంటర్వ్యూలో అనుష్క చేసిన కామెంట్స్ వైరల్ గా మారాయి. తనకు 6వ తరగతిలోనే లవ్ ప్రపోజల్ వచ్చిందని.. ఐ లవ్ వ్యూ అనే మాటకు అర్థం తెలియక తాను కూడా సరే అన్నానని గుర్తుచేసుకుంది. “”నేను 6వ తరగతి చదువుతున్నాను. ఒక అబ్బాయి నా దగ్గరకు వచ్చి ‘ఐ లవ్ యు’ అని అన్నాడు. ఆ వయసులో, నాకు ఆ పదానికి అర్థం కూడా తెలియదు. కానీ అతను నన్ను అడిగినప్పుడు, నేను అమాయకంగా ‘సరే’ అని చెప్పాను. ఇప్పుడు అది తన జీవితంలో అందమైన జ్ఞాపకం” అంటూ చెప్పుకొచ్చింది. ఇప్పుడు అనుష్క కామెంట్స్ నెట్టింట వైరలవుతున్నాయి. సూపర్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. కానీ ‘అరుంధతి’ సినిమా ఆమెకు వేరే గుర్తింపును ఇచ్చింది. తెలుగుతోపాటు తమిళంలో స్టార్ హీరోల సరసన వరుస అవకాశాలు అందుకుంటూ తనదైన ముద్ర వేసింది. ఇప్పుడు ఇండస్ట్రీకి దూరంగా ఉంటుంది.

క్రీడా వాయిస్

# టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా బిగ్ విలన్..

## సూర్య సేనను ఓడించే సత్తా ఉన్న టీం ఏదంటే..?

ఐసీసీ టోర్నమెంట్లలో భారత్‌పై ఆస్ట్రేలియాకు బలమైన రికార్డు ఉన్నప్పటికీ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 2026 టి 20 ప్రపంచ కప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాతో తలపడాలని కోరుకుంటున్నాడు. నవంబర్ 25న, షెడ్యూల్‌ను ప్రకటించడానికి ఐసీసీ ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. అందులో సూర్యకుమార్ యాదవ్ కూడా ఉన్నాడు. టీ20 ప్రపంచ కప్ 2026 కోసం టీం ఇండియా సిద్ధమవుతోంది. సూర్యసేన తమ టైటిల్‌ను కాపాడుకోవడానికి పూర్తిగా సిద్ధంగా ఉంది. స్వదేశంలో గెలిచే అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోదు. కానీ, 2026 టీ20 ప్రపంచ కప్‌లో భారత జట్టుకు గణనీయమైన ముప్పు కలిగించే ఒక జట్టు ఉంది. వరుసగా ప్రపంచ కప్‌లు గెలవాలనే భారతదేశ కలను బద్దలు కొట్టగల ఏకైక జట్టు ఇది. కాబట్టి, ఈ జట్టును భారత జట్టు తేలికగా తీసుకోకూడదు.

**ఈ జట్టు భారతదేశానికి పెద్ద ముప్పుగా మారే ఛాన్స్..**

రాబోయే 2026 టీ20 ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియా భారత జట్టుకు గణనీయమైన ముప్పుగా మారవచ్చు. ఆస్ట్రేలియన్లు ఐసీసీ టోర్నమెంట్లలో స్థిరంగా అదుతేమైన ప్రదర్శనను ప్రదర్శిస్తూ, టైటిల్ గెలుచుకోవాలనే భారత జట్టు కలలను పదే పదే చెదరగొట్టిన సంగతి తెలిసిందే. కానీ, ఈసారి సూర్యకుమార్ యాదవ్ ఎలాంటి



పొరపాటు జరగకుండా ఉండాలని కోరుకుంటాడు. కంగారూలపై అదుతేమైన విజయాన్ని సాధించడం ద్వారా భారత జట్టు తరపున టైటిల్ గెలుచుకోవాలని ప్రయత్నిస్తాడు.

**భారత జట్టు కలకు అడ్డుగా కంగారుల టీం..**

భారత అభిమానులు ఇప్పటికీ నవంబర్ 19, 2023 తేదీని పూర్తిగా మర్చిపోలేదు. ఆ రోజున, అహ్మదాబాద్‌లో భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య 2023 ఒడిఐ ప్రపంచ కప్ ఫైనల్ జరిగింది. అక్కడ ఆస్ట్రేలియన్లు అదుతేమైన విజయాన్ని సాధించారు. 12 సంవత్సరాల తర్వాత ఒడిఐ ప్రపంచ కప్ గెలవాలనే భారత జట్టు కలను చెదరగొట్టింది. అయితే, ఆస్ట్రేలియన్లు ఒక ప్రధాన ఐసిసి టోర్నమెంట్‌లో భారత జట్టును ఓడించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో 2010 టీ20 ప్రపంచ కప్ సెమీ-ఫైనల్లో భారత జట్టును ఓడించింది. అదే సమయంలో 2003 వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌లో కూడా ఆస్ట్రేలియాతో భారత జట్టుకు పెద్ద దెబ్బ తగిలింది.

**2026 టీ20 ప్రపంచ కప్ ఫైనల్లో ఆస్ట్రేలియాను ఢీ కొట్టనున్న సూర్య..**

ఐసిసి టోర్నమెంట్లలో భారత్‌పై ఆస్ట్రేలియాకు బలమైన రికార్డు ఉన్నప్పటికీ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 2026 టి 20 ప్రపంచ కప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాతో తలపడాలని కోరుకుంటున్నాడు. నవంబర్ 25న, షెడ్యూల్‌ను ప్రకటించడానికి ఐసీసీ ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. అందులో సూర్యకుమార్ యాదవ్ కూడా ఉన్నాడు. భారత జట్టు టీ20 ప్రపంచ కప్ 2026 ఫైనల్‌కు చేరుకుంటే మీరు ఏ జట్టుతో ఆడాలనుకుంటున్నారు అని అడిగినప్పుడు, సూర్య ఇలా సమాధానమిచ్చాడు, “నరేంద్ర మోడీ స్టేడియంలో ఆస్ట్రేలియాను ఓడించాలనుకుంటున్నాను.” స్పష్టంగా, భారత అభిమానులు నవంబర్ 19, 2023 నాటి ఓటమిని మరచిపోలేదు, అలాగే టైటిల్ గెలుచుకునే దగ్గరగా వచ్చిన జట్టులో భాగమైన సూర్యకుమార్ యాదవ్ కూడా మర్చిపోలేదు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైమ్ వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్



# థాయిలాండ్‌లో ధోని హల్చల్..

## న్యూ ఇయర్ ఎవరితో సెలబ్రేట్ చేసుకున్నాడో తెలుసా?



టీమిండియా దిగ్గజ ఆటగాడు మహేంద్ర సింగ్ ధోని 2026 సంవత్సరాన్ని థాయిలాండ్‌లో స్వాగతించారు. ఈ ప్రత్యేక సందర్భంగా ఆయన తీసుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఆ వివరాలంటే ఓసారి చూద్దాం.. ఎవరితో సెలబ్రేట్ చేసుకున్నాడో చూద్దాం.. 2026 సంవత్సరాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఉత్సాహంగా స్వాగతించారు. నూతన సంవత్సరాన్ని ఎంతో ఉత్సాహంగా సెలబ్రేట్ చేసుకున్నారు. భారత క్రికెట్ మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని ఈ ప్రత్యేక సందరాన్నీ థాయిలాండ్‌లో సెలబ్రేట్ చేసుకున్నారు. నూతన సంవత్సర దినోత్సవం నాడు ధోని థాయిలాండ్‌లో కనిపించాడు. అతని ఫోటోలు సోషల్ మీడియాలో అంతటా వ్యాపించాయి. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, ధోని థాయిలాండ్‌లో ఎవరితో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నాడు? ధోని తన కుటుంబంతో కలిసి థాయిలాండ్‌లో నూతన సంవత్సరాన్ని స్వాగతించాడు.

ఈ ప్రత్యేక సందర్భంలో అతని భార్య సాక్షి, కుమార్తె జివా కూడా అతనితో కలిసి కనిపించారు. ధోని థాయిలాండ్‌లో నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న ఫోటోను ధోని భార్య సాక్షి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ధోని, అతని కుటుంబం థాయిలాండ్‌లోని ఫుకెట్‌లో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. 2026 సంవత్సరం ధోనికి చాలా ముఖ్యమైనది. ఈ సంవత్సరం అతను ఐపీఎల్‌లో ఆడటం అతని చివరిసారి కావచ్చు. క్రికెట్ అభిమానులు ధోనిని ఆటలో చూసే చివరి సంవత్సరం ఇదే కావచ్చు. ఈ సంవత్సరం, అతను తన రిటైర్మెంట్ గురించిన ఊహాగానాలకు ముగింపు పలకవచ్చు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com